THE ANDHRA PATRIKA - MADRAS

ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్యచరిత్ర
వెల రు 5-0-0లు, ప్యాకింగ్ పోస్టేజి రూ. 1-5-0.
ఆంధ్ర గ్రంథమాల
పోస్టు బాక్సు 212, మద్రాసు 1.

ఆంధ్రపత్రిక

300226

శ్రీ మద్భగవద్గీత
శ్రీ కాశీఖండి నాగేశ్వరరావుగారు
తెలుగు పద్యరూపము
వెల రు 4-0-0 పోస్టేజి రు. 0-10-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd. No. M, 1118 సంపుటం 38. సంచిక 280 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. శనివారం 12-1-1952 వెల 1 అణా, హోల్ 0-1-2.

చెన్నరాష్ట్రంలో యిప్పటికి 85 అసెంబ్లీస్థానాల ఫలితాల ప్రకటన

వ్యవసాయశాఖామంత్రి ఎ.బి. శెట్టి ఎన్నిక

కాంగ్రెస్‌కు 36; స్వతంత్రులకు 10 స్థానాలు

ఇరాక్‌లో కొత్త నూనెగని

బాగ్దాదు, జనవరి 10: ఇరాకులో రెండు మైళ్లలోతున ఒక కొత్తకిరసనాయిలుగని త్రవ్వబడింది. ఇంతలోతైన నూనెగని ప్రపంచంలో ఇంతవర కెక్కడాలేదు. బాస్రా అండ్ యిరాక్ పెట్రోలియం కంపెనీ మేనేజింగ్ డైరెక్టరయిన హెచ్. యస్. గిబ్సనుగారు యీగని అన్నారు. 1955 సంవత్సరాంతానికి యీ గనిలోనుంచి సుమారు 80 లక్షల టన్నుల నూనె తీయబడగలదు. 80 అంగుళాల తూములోటము నూనె సరఫరాకోసం సిరియాలోని మధ్యధరాసముద్ర తీరపు రేవు అగు బనియాస్ వరకు యీ గని నుండి వేయబడును.

గుంటూరులో శ్రీ నడింపల్లి నరసింహారావుగారి గెలుపు : కృషిక్ పార్టీకి మరి 2 స్థానాలు

మద్రాసు, జనవరి 11:— ఇప్పటివరకూ మద్రాసు రాష్ట్రశాసనసభలోని 85 స్థానాల ఫలితాలు ప్రకటింపబడినవి. వీటిలో 36 స్థానాలు కాంగ్రెసుకు, మిగతా 49 స్థానాలు కాంగ్రెసేతర పార్టీలకు స్వతంత్రులకు లభించాయి. ఇవాళ ఫలితాలు ప్రకటించబడిన 17 స్థానాలలోను (ఇవి పై 85 లో చేరినవే) కాంగ్రెసుకు 7, కమ్యూనిస్టులకు 1, ప్రజాపార్టీకి 1, కృషిక్ పార్టీకి 2, కామన్వీలు 1, తమిళనాడు టాయిలర్స్‌కు 1, ముస్లిం లీగు 1, స్వతంత్రులకు 3 స్థానాలు లభించాయి. ఇవాళటి ఫలితాలలో చెప్పుకోదగ్గవి. రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి ఎ. బి. శెట్టి ఎన్నికకావడం.

మద్రాసు శాసనసభలో కొంతకాలం ప్రతిపక్షనాయకుడైన రాజా ముత్తయ్యచెట్టియార్ పెద్ద మెజారిటీతో గెలిచారు.

ఆంధ్రలో తూర్పుగోదావరి జిల్లాలోని నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థి వత్సవాయి వెంకటకృష్ణంరాజు బహదూర్ పెద్ద మెజారిటీతో ఎన్నికైనారు.

గుంటూరుజిల్లా పొన్నూరు నియోజకవర్గంలో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి కొల్లా వెంకయ్య, గుంటూరు నియోజకవర్గంలో ప్రజాపార్టీ అభ్యర్థి నడింపల్లి వెంకటలక్ష్మీనరసింహారావు, పత్తేనపల్లి నియోజకవర్గంలో వావిలాల గోపాలకృష్ణయ్య (స్వతంత్ర), విశాఖజిల్లా చోడవరం నియోజకవర్గంలో కృషికారులోక్ పార్టీ అభ్యర్థి కె. వి. రామేశం, యలమంచిలి నియోజకవర్గంలో కృషికారు పార్టీ అభ్యర్థి పప్పల బాపన్నాయుడు గెలుపొందారు.

వివిధపార్టీల బలాబలాలు :

రాష్ట్రం: కాంగ్రెసు 36, కమ్యూనిస్టు 11, ప్రజాపార్టీ 8, కృషిక్ పార్టీ 5, సోషలిస్టు 1, తమిళనాడు టాయిలర్స్ 1, కామన్వీలు 4, ముస్లింలీగు 2, షె. తి. ఫె. 1, స్వతంత్రులు 12

ఆంధ్ర: కాంగ్రెసు 10, ప్రజాపార్టీ 5, కృషిక్ పార్టీ 5, కమ్యూనిస్టులు 7, షె. తి. ఫె. 1, స్వతంత్రులు 4.

నియోజకవర్గంవారీగా ఫలితాల ప్రకటన

తుని—(కాంగ్రెసు)

తూర్పుగోదావరిజిల్లాకు చెందిన ఈ నియోజకవర్గం శాసనసభ స్థానానికి కాంగ్రెసు అభ్యర్థి వి. వి. కృష్ణంరాజు బహదూర్ ఎన్నికైనారు.

నియోజకవర్గంఓటర్ల సంఖ్య 761751.

పోలైనవోట్లు	47118.
వి. వి. కృష్ణంరాజబహదూర్ (కాం)	30,498.
ఎనుముల వెంకన్నదొర (కె. యం. పి.)	12,917.
గార అప్పారావు (షె. తి. ఫె.)	6351.
పోమరాతు వెంకందొర (స్వ)	3,614
ఈరంకి వెంకట్రావు (సో)	2,738

చోడవరం (కృషిక్)

విశాఖజిల్లాకు చెందిన యీ నియో

(2-వ పేజీ చూడుడు)

హైద్రాబాద్ విద్యాశాఖామంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణరావు ఎన్నిక

సంస్థానశాసనసభకు 88 మంది సభ్యులఎన్నిక

హైదరాబాదు, జనవరి 11: సంస్థాన శాసనసభకు షాద్‌నగర్ నియోజకవర్గంనుంచి పోటీచేసిన కాంగ్రెసు అభ్యర్థి బూర్గుల రామకృష్ణరావు గారు అత్యధిక మెజారిటీతో ఎన్నికైనారు ఈ నియోజకవర్గంలో నిమొత్తంవోట్లు 57,087. పోలైనవోట్లు 29,252

బి. రామకృష్ణరావు (కాం)	15,402
యల్ యల్. రెడ్డి (స్వ)	6,833
రామరెడ్డి (సో)	6,527.

అహ్మదూర్ పూరులో కాంగ్రెసు [illegible] నియోజకవర్గం [illegible] కాంగ్రెసు అభ్యర్థి నివర్తిరెడ్డి [illegible]దేవ రెడ్డి గారు ఎన్నికైనారు. [illegible]డి మొత్తం వోట్లు 43,342. పోలైనవోట్లు 22,360.

నివర్తిరెడ్డి రామదేవరెడ్డి (కాం)	12,868
మాణిక్‌రావ్ కిషన్‌రావు ((ఫంట్)	8,047
భగవాన్‌దాస్ కన్యాల (సో)	1,445

సోషలిస్టు అభ్యర్థికి ధరావత్తు పోయింది

షోరాపూరులో మరొక కాంగ్రెసు విజయం

షోరాపూరులో ఇంకొక కాంగ్రెసు అభ్యర్థి మల్లప్పగారు గెలిచారు. ఆ నియోజకవర్గంలోని మొత్తంవోట్లు 48 312 పోలైనవోట్లు 17,852.

మల్లప్ప (కాం)	9,428
దొడ్డప్ప (స్వ)	1,207
మహాంతస్వామి (స్వ)	7,217

పలుప్పూరులో కాంగ్రెసు

పలుప్పూరులో మాడ శాసనసభకు కాంగ్రెసు అభ్యర్థి దేశపాండే బాపూరావు గారు యెన్నుకోబడినారు. అక్కడి మొత్తం ఓట్లు 50,689. పోలైనవి ఓట్లు 27,864.

దేశపాండే బాపూరావు (కాం)	15611
కె. మాధవరావు (సో)	10,656
కులకర్ణి రంగరావ్ ((ఫంట్)	1,593

ఓటు అభ్యర్థికి ధరావత్తు పోయింది.

ములుగులో ఫ్రంట్

ములుగులో ఫ్రంట్ అభ్యర్థి హనుమంతరావుగారు గెలిచారు. అక్కడి ఓట్ల మొత్తం 50,071. పోలైనవి ఓట్లు 23 862

హనుమంతరావు ((ఫంట్)	7,132
రాజ్యలక్ష్మీదేవి (కాం)	6,518
వై. సూర్యనారాయణరావు (సో)	3,562
నరసయ్య (స్వ)	2,317
డి. సూర్యనారాయణ (స్వ)	2,300
పి. శ్రీనివాసరావు (స్వ)	2,088

చివరి నలుగురికీ ధరావత్తులు పోయాయి.

ఆంధోల్‌లో స్వతంత్రుడు

ఆంధోల్‌లో స్వతంత్ర అభ్యర్థి శరణ్ గౌడుగారు గెలిచారు. అక్కడి వోట్ల మొత్తం 58,175. పోలైనవి ఓట్లు 12,563.

శరణ్ గౌడు (స్వ)	9,370
దత్తాత్రేయరావు హనుమంతరావు (కాం)	8,193.

ప్రైవేటు సంస్థలకు ప్రభుత్వ విజ్ఞప్తి

హైదరాబాదు, జనవరి 10: రోజుకూలికి మొప్పం తెచ్చుకోకుండా పాటక జనసుందరూ పోలింగులో పాల్గొనడానికి వీలు గా లేవు 15-వ తేదీనాడు హైదరాబాదు, సికింద్రాబాదుల్లోని కార్మికులందరికీ జీతంతోడి సెలవు ప్రకటించాలని హైదరాబాదు ప్రభుత్వంవారు ఆ జంట నగరాల్లోని ఫ్యాక్టరీలూ, ఇతరసంస్థల యజమానులకూ వ్యవస్థాపకులకూ విజ్ఞప్తిచేశారు.

హైద్రాబాదులో జనవరి 15 వ తేదీ సెలవు

సాధారణ ఎన్నికల సందర్భంగా ఈ 15 వ తేదీన హైదరాబాదు, సికింద్రాబాదు మునిసిపాలిటీ అధికారపరిధిలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, న్యాయస్థానాలు, విద్యాసంస్థలను మూసివేయవలసినదిగా హైదరాబాదు ప్రభుత్వంవారు ఆదేశించారు.

న్యాయమూర్తి శ్రీనివాసాచారి వోటు వేయరట

హైదరాబాదు, జనవరి 10: ఈ జనవరి ఎన్నికల్లో తమ వోటు ఎటూ వేయకుండా ఉండడానికి హైదరాబాదు హైకోర్టు న్యాయమూర్తి శ్రీనివాసాచారిగారు నిశ్చయించుకొన్నారు.

ట్రావెన్కూర్ రబ్బర్ వర్క్స్,
తిరువేంద్రం.
వాడకానికు, సర్వీసుకు పేరొందిన మా హోసులు అన్నివనులకు, సకక్, డెలివరీ, ఆయిల్, పెట్రోలు, గాలి వగైరాలకు ఉపయోగపడునవి దొరకును.
ఇకపై కార్ స్టీరింగ్, గరి టైర్లు, సైకిల్ టైరు, ట్యూబులు, బట్ హోసులు, వాషర్లు, రింగులు, కూపన్లు, ఆట బొమ్మలు మొదలైనవి కూడ చేయబడును.
వివరములకు:
అధికారము కొందిన డిస్ట్రిబ్యూటర్లు:
కసరిచ్ అండ్ కో,
38 బీచ్ రోడ్డు, మద్రాసు - 6.

మధ్యప్రదేశ్‌లో 85 స్థానాల్లోనూ 68 స్థానాలు కాంగ్రెస్ పార్టీకే

బొంబాయి ఉత్తర పార్లమెంట్ నియోజకవర్గానికి కాంగ్రెస్ అభ్యర్థి గెల్చే సూచన

నాగపూర్, జనవరి 11: నేడు మధ్యప్రదేశ్ శాసనసభకు కాంగ్రెసు నియోజకస్థానంనుంచి కాంగ్రెస్ అభ్యర్థి బ్రజంగ్ జోతికేదార్ గారు ఎన్నికయినారు. జనసంఘ అభ్యర్థి ఒకరూ, నలుగురు స్వతంత్ర అభ్యర్థులూ డిపాజిట్లను పోగొట్టుకున్నారు.

నిన్నటిదినం మరి ఆరుగురు కాంగ్రెసు ప్రతినిధులు ఎన్నిక అయినారు. దీనితో మొత్తం కాంగ్రెసు సభ్యుల సంఖ్య 67 కి పెరిగింది.

నాగపూర్ (1) నుంచి నాగపూర్ రాష్ట్రీ కాంగ్రెసు సంఘ కార్యదర్శి మదన్‌గోపాల్ అగర్వాల్ గారు 12 మంది అభ్యర్థులను ఓడించి ఎన్నిక అయినారు. ప్రత్యర్థులలో జనసంఘ, షెడ్యూల్డుకాస్టు ఫెడరేషన్ అభ్యర్థులు మినహా మిగిలిన 10 మందికి డిపాజిట్లు పోయినవి.

భాలాపూర్ జనరల్ స్థానం నుంచి సయ్యద్ ఘయాసుద్దీన్ వసీరుద్దీన్ కాజీ, రిజర్వు స్థానంనుంచి దగ్‌డూ సంగో జీ పలాస్ పగర్ గార్లు కాంగ్రెసుతరఫున ఎన్నిక అయినారు. సుర్తినుంచి జ్యోతిష్‌జ్వాలా ప్రసాద్, కోటానుంచి కౌశికాంతివారీ, పిపారియానుంచి నారాయణ్ సింగ్ గార్లు కాంగ్రెసుతరఫున ఎన్నిక అయినారు.

ఉత్తర బొంబయి పార్లమెంటు నియోజకవర్గం

బొంబాయి, జనవరి 11: ఉత్తర బొంబాయి పార్లమెంటు నియోజకస్థానంలో కాంగ్రెసు అభ్యర్థి వి. బి. గాంధీగారికి 1,49,081 ఓట్లు వచ్చినట్లు తెలుస్తున్నది. ఇంకా అశోక మెహతా (సో) కజ్రోల్కర్, (కాం.రి) కె. బి. జోషీ (రా. రా. ప.) పారులేకర్ (స్వ) గార్ల ఓట్లు లెక్కించవలసివున్నది.

ఉత్తరబొంబాయి పార్లమెంటు ద్విసభ్య నియోజకస్థానంలో పోటీచేసిన 8 మంది అభ్యర్థులలో ముగ్గురివోట్లను లెక్కపెట్టవలసిన్నా పూర్తిఅయింది. షెడ్యూలు తరగతుల నాయకుడు డా॥ అంబేద్కర్ గారికి 1,23,783 వోటు, కమ్యూనిస్టు నాయకుడు ఎస్. ఎ. డాంగేగారికి 96,538, డా॥ జి. వి. దేశముఖ్ (స్వ) గారికి 40.814 వోట్లు వచ్చినవి. డాంగేగారికి ఇంకా 38996 వోట్లు ఎక్కువే వచ్చినా అని చెలవని నిర్ణయించబడ్డది.

ఇప్పటికు కాంగ్రెసు అభ్యర్థి డా॥ వి. బి. గాంధీగారి వోట్లు లెక్కించబడుతున్నది. చేటి లెక్కింపు ముగిసేటప్పటికి ఆయనకు 87,354 వోట్లు వచ్చినవి. ఇంకా లెక్కపూర్తికాలేదు. వీరుకాక కె. బి. జోషి. (స్వ) ఎన్. వి. పారులేకర్ (స్వ), ఎన్. యెన్ కజ్రోల్కర్ (కాం. రి) అశోక మెహతా (సో) గార్ల వోట్లను లెక్కించవలసి ఉన్నది. మొత్తం 782 వేల వోట్లు పడ్డవి.

బొంబాయి అసెంబ్లీ

బొంబాయి, జనవరి 10: బొంబాయి కార్మిక, పరిశ్రమలశాఖ మంత్రి నాయిక్ నింబాల్కర్, నిమ్నజాతుల పునరుద్ధరణశాఖ మంత్రి బి. డి. తిపా సే గార్లు శాసనసభకు ఎన్నికయినట్లు నేడు అధికారికత్వా ప్రకటించబడ్డది. వారు పతారాజిల్లా ఫల్టాన్-మాక్ ద్విసభ్యస్థానంలో జనరల్, రిజర్వు స్థానాలకు ఎన్నిక అయినారు.

అస్సాం

సిల్చార్, జనవరి 10: నేడుఅస్సాం శాసనసభకు మరిఒక కాంగ్రెసుఅభ్యర్థి ఎన్నికయినందువల్ల కాంగ్రెసు స్థానాలసంఖ్య 8 కి పెరిగింది.

బార్‌ఖోలానుంచి కాంగ్రెసు అభ్యర్థి రాయ్‌చంద్ నాన్‌గారు ఆరుగురు ప్రత్యర్థులను ఓడించి ఎన్నిక అయినారు.

ఒరిస్సా

కటక్, జనవరి 10: గడచిన 24 గంటల్లోనూ ఒరిస్సా శాసనసభ ఎన్నికల్లో ఒక్కఫలితమే ప్రక

(3 వ పేజీ చూడుడు)

మధ్యప్రాచ్యసమస్యల పరిష్కారం

అరబ్‌రాజ్యాల లక్ష్యాల సిద్ధికి అగ్రరాజ్యాలు దోహదం చేయాలని ఈజిప్టు మంత్రి సూచన

కెయిరో, జనవరి 10: స్టర్లింగు నిలువలనుండి ఈజిప్టుకు చెల్లిస్తున్న ముత్తాన్ని తగ్గించదలుస్తున్నట్లు బ్రిటిషు ప్రభుత్వం ఈజిప్టుకు తెలియపరచలేదని ఈ జిప్టుప్రభుత్వ ఆర్థికశాఖ ఉపకార్యదర్శి ట్యూఫిక్ ఘ్యూనస్ బేగతిరాత్రి ప్రకటించారు.

ఈఏడాది ఈజిప్టుకు విడుదలచేసే ముత్తాన్ని 50 లక్షల పౌండ్లకు తగ్గించడానికి బ్రిటన్ నిశ్చయించినట్లు సోమవారంనాడు లండన్ నుండి వచ్చిన వార్తలు ఉన్నవి.

ట్యూఫిక్ బే ఇంకా ఇలా చెప్పారు. "స్టర్లింగు నిలువల విషయమై ఈ ఉభయదేశాలు లోగడ జరుపుకున్న ఒడంబడిక పదిసంవత్సరాలవరకు అమలులో ఉంటుంది. దాని ననుసరించి బ్రిటన్ ఈజిప్టుకు సాలుకు దాదాపు ఒకకోటి పౌండ్లుచెల్లించవలసిఉన్నది. ఈజిప్టు స్టర్లింగు నిలువలు 4,50,00,000 పౌండ్లకన్న తక్కువ పక్షంలో బ్రిటన్ అదనంగా మరి 50 లక్షల పౌండ్లుకూడా చెల్లించవలసి ఉన్నది. అదికాక అదనంగా మరి 1,10,00,000 పౌండ్లవిలువ కలిగిన నూనె కూడా బ్రిటన్ సరఫరా చేయవలసి ఉన్నది"

తాత్కాలిక విదేశాంగ మంత్రి ప్రకటన

ఈజిప్టు, తదితర అరబ్ రాజ్యాల జాతీయ లక్ష్యాలను గుర్తించి, అవి సఫలమయ్యేటట్లు చేయడం ఒక్కటే మధ్యప్రాచ్య సమస్యల పరిష్కారానికి మార్గమని ఈజిప్టు తాత్కాలిక విదేశాంగ మంత్రి ఫరాగ్ పాషా నేడు ప్రకటించారు.

చర్చిల్, ట్రూమన్‌లు నిన్న వాషింగ్టన్‌లో చేసిన సమష్టి ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ ఆయన ఇంకా ఇలా చెప్పారు:- "అగ్రరాజ్యాలన్నీ ఈ విషయాన్ని గుర్తిస్తున్నవనే నేను ఆశిస్తున్నాను."

సౌదీ అరేబియా రాజు మధ్యవర్తిత్వం

ఆంగ్లో-ఈజిప్షియన్ తగాదా పరిష్కార ప్రయత్నంలో మధ్యవర్తిత్వం నెరపడానికి సంసిద్ధంగా ఉన్నట్లు సౌదీ అరేబియా రాజు ఇబిన్ సౌదీ ఈ ఉభయదేశాలకు తెలియపరిచారని ఇక్కడి అభిజ్ఞ వర్గాలవారు చెబుతున్నారు. ఈ సందర్భంలో ఇబిన్ సౌదీ స్వయంగా ఈజిప్టు రాజు ఫరూక్‌కు, ప్రధాని నహాస్ పాషాకు పంపిన లేఖలను ఈజిప్టు ప్రభుత్వం పరిశీలిస్తున్నదట.

మధ్యప్రాచ్య రక్షణ వ్యవస్థ

పారిస్, జనవరి 10: మధ్యప్రాచ్య రక్షణవ్యవస్థలో పాల్గొనడానికి ఈజిప్టు నిరాకరిస్తున్నదని సమితిలోని ఈజిప్టు ప్రతినిధివర్గం నేడు పునరుద్ఘాటించినది.

ఆంగ్లో - అమెరికన్ లక్ష్యాల సాధనకు మధ్యప్రాచ్య రక్షణ వ్యవస్థ

వెనుకపడినదేశాల్లో భూమిసంస్కరణల అమలుకు తక్షణం చర్యలు తీసుకోవాలి

సమితి ఆర్థికసంఘ హెచ్చరిక

ఆర్థికాభివృద్ధిని సాధించి రాజకీయ స్థిరత్వాన్ని ఏర్పరచడానికి అదొక్కటే మార్గం

పారిస్, జనవరి 10: ప్రపంచ దేశాలన్నిటిలో ముఖ్యంగా వెనుకబడిన దేశాలలో భూమి సంస్కరణలు ప్రవేశపెట్టవలసినదని ఉద్బోధిస్తూ విశ్వరాజ్యసమితి ఆర్థికసంఘం ఈ రోజున ఒక తీర్మానం చేసినది. ఈ తీర్మానానికి అనుకూలంగా 43 ఓట్లు వచ్చినవి. ఏ దేశమూ ప్రతికూలంగా ఓటు చేయలేదు.

సోవియట్ యూనియన్, తదితర కమ్యూనిస్టు దేశాలు తీర్మానానికి అనుకూలంగా ఓటుచేసినవి.

పాలస్తీనాలోని అరబ్‌లు భూములను అక్రమంగా వశపరచుకున్న ఇజ్రేల్ తీర్మానం ప్రతిపాదించిన దేశాలలో ఉన్నదని అధిక్షేపిస్తూ అయిదు అరబ్ రాజ్యాలు తాటస్థ్యం వహించినవి. తీర్మానం ప్రతిపాదించిన తొమ్మిది దేశాలలో ఇండియా, పాకిస్తాన్‌లు కూడా ఉన్నవి.

ఆర్థికసంఘం ఆమోదించిన తీర్మానం ఇలా ఉన్నది: "వ్యవసాయదారులు, వ్యవసాయ కార్మికుల పరిస్థితిని అభివృద్ధిపరచడానికి, ఆర్థికాభివృద్ధికి దోహదంచేసి ప్రపంచంలో అంతటా రాజకీయస్థిరత్వం నెలకొల్పడానికి సభ్యదేశాల ప్రభుత్వాలు తగిన భూమిసంస్కరణలు ప్రవేశపెట్టాలి. చిన్న వ్యవసాయదారుల పరిస్థితిని చక్కబరచి, వారికి వ్యవసాయ పరికరాలు, పశువులు, విత్తనాలు లభ్యమయ్యేటటు చేయడానికి, వారు ఋణాలనుండి విముక్తులవడానికి కృషి చేయాలి. వ్యవసాయాభివృద్ధికి, భూమి సంస్కరణలు అమలుపరచడానికి ఋణాలకై వెనుకపడిన దేశాలు పెట్టుకునే దరఖాస్తులను ప్రపంచబ్యాంకు సానుభూతితో పరిశీలించాలి."

భూమి సంస్కరణలపై పోలెండు విడిగా ప్రవేశపెట్టిన మరొక తీర్మానాన్ని ఆర్థికసంఘం త్రోసిపుచ్చినది. పోలిష్ తీర్మానానికి అనుకూలంగా 9 ఓట్లు, ప్రతికూలంగా 24 ఓట్లు వచ్చినవి. 15 దేశాలు తటస్థంగా ఉన్నవి

"విదేశీయసంస్థల ఉపయోగానికి రైతులవద్దనుండి అక్రమంగా వశపరచుకున్న భూములను తిరిగి వారికి వత్తం చేయా"లంటూ ఆ తీర్మానంలో ఉన్నది. ఆ ప్రతిపాదనను చాలదేశాలు అధిక్షేపించినవి.

ఇండోనీషియాలో తోటలు మొదలైనవి విదేశీయసంస్థల స్వాధీనంలో ఉన్నప్పటికీ ఆ సంస్థలకు దేశానికి మేలు చేకూరుతున్నట్లు ఇండోనీషియా ప్రతినిధి చెప్పారు

ఆర్థిక సంఘం ఆమోదించిన తీర్మానం ప్రతిపాదించిన దేశాలలో ఇండియా మొదట చేరలేదు కాని ఋణాలవిషయమై ప్రపంచబ్యాంకు వద్ద ఒక్క అభ్యర్థనను చేయాలటూ భారత ప్రతినిధి శ్రీ నారాయణ్ వాలా చేసిన సూచనను ఇతర ప్రతిపాదకులు అంగీకరించిన తర్వాత వారితో కలిసి ఆ తీర్మానం సమష్టిగా ప్రతిపాదించడానికి ఇండియా సమ్మతించినది

భూమి సంస్కరణలు ప్రవేశపెట్టడానికి విశేషమైన ధనవ్యయ మౌతుందని చెబుతూ, అందువల్ల అంతర్జాతీయ ఆర్థిక సహాయం ఇండియా వంటి వెనుకపడిన దేశాలకు అవసరమనీ శ్రీ నారాయణ్ వాలా గత రాత్రి ప్రకటించాడు

వాషింగ్టన్, జనవరి 10: జనరల్ ఐసెన్‌హోవర్ అమెరికా అధ్యక్షుడవడానికి పోటీచేయదలిస్తే తాను ఆయన్ను ప్రతిఘటించేది లేదని ప్రెసిడెంట్ ట్రూమన్ నేడు ప్రకటించారు

గంటల పంచాంగం

ఖర సం॥ పుష్య శు॥ పూర్ణిమ

1952 సం॥ జనవరి 12 శనివారం

శ॥పూర్ణిమ ప 10-24 పున రా 9-4వర్జ్యం ప 8-11 ల 9-59 కు.

బ॥ ప్రథమ జనవరి 13 ఆదివారం

ఆ॥ ప్రథమ ప 1-8 పుష్య రా 12-45 వర్జ్యం ఉ 6-48 ల 8-31 కు.

ఆంధ్రపత్రిక

ఒకరు లేయని యొనరించిన సరవరి,
ముప్రియము తన మనంబున తగు దా
నాతులకు నవియనుటకునికి పరాయణము
నరసురధర్మనిలయుండు కెల్లన్ (మహాభారతము)

ఖర సం॥ పుష్య శు॥ పూర్ణిమ

శ ని వా రం

భూ సం స్కా ర ణ లు

ఆర్థిక స్వాతంత్ర్యం లేని రాజకీయస్వాతంత్ర్యం నిరర్థకం. ప్రజల ఆర్థికాభివృద్ధికి ప్రధాన సాధనంగా ఉపయోగ పడినప్పుడే, రాజకీయస్వాతంత్ర్యం సార్థక మవుతుంది

జాతీయ భావోద్దీపితమై రాజకీయ స్వాతంత్ర్యాన్ని స్థాపించుకున్న నవ్యాసియా ఖండం ఈనాడు అనేక ఆర్థిక సమస్యలతో సతమత మవుతున్నది ఆసియాఖండ ఆర్థిక సమస్యలంటే ప్రధానంగా వ్యవసాయ సమస్య లేనని వేరే చెప్పవలసిన అగత్యం లేదు.

ప్రాచ్యఖండం మొత్తంమీద, ఒక్క జపాన్ తప్ప, మిగతా అన్ని దేశాలలోనూ ప్రజా బాహుళ్యానికి ముఖ్యవృత్తి వ్యవసాయమే అందుచేత భారతదేశంలోగాని, ఇతర ప్రాచ్యరాజ్యాలలోగాని వ్యవసాయ వృత్తిని సమున్నతంగా చేయడమే ఆర్థికాభివృద్ధి సాధ్యపడుతుంది. శతాబ్దాల తరబడి సామ్రాజ్యశక్తుల పీడనవల్ల [illegible] పారిశ్రామికాభివృద్ధి ఎంతో వెనుకబడి వున్న ఈ రాజ్యాలలో వ్యవసాయమే ప్రధానపరిశ్రమకూడా అయింది ఇతర పరిశ్రమల స్థాపనకై ఇప్పుడిప్పుడే ఉద్యమిస్తున్న ప్రాచ్యఖండంలో వ్యవసాయానికి కూడా సమానమైన, సముచితమైన స్థానం లభ్యం కావాలి, తాత ముత్తాతల హయాంనుంచీ వస్తున్న పాత పద్ధతులకు స్వస్తిచెప్పి, వ్యవసాయాన్ని ఆధునిక పరిస్థితులకు అనుగుణమైన విధంగా సంస్కరించడం ఎంతైనా అవసరం.

ఐక్యరాజ్యసమితి ఆర్థిక సంఘం మొన్నటి సమావేశంలో ఆమోదించిన తీర్మానం వెనుకబడిన దేశాలలో వ్యవసాయ సంస్కరణలు, ఇతర భూస్వామ్య విధాన సంస్కరణలు ప్రస్తుత పరిస్థితులలో ఎంత అవసరమో ఉద్ఘాటిస్తున్నది. రైతుల, వ్యవసాయ కార్మికుల స్థితిగతులను బాగుచేయడానికీ, ఆర్థికాభివృద్ధి సాధించడానికీ, ప్రపంచంలో రాజకీయ సుస్థిరత్వాన్ని కాపాడడానికీ ఆయా ప్రభుత్వాలు తీవ్రమైన భూ సంస్కరణ లన్నిటినీ అమలు పరచాలని కోరడమేగాక, చిన్న వ్యవసాయదారులకు సేద్యాభివృద్ధికి కావలసిన సదుపాయాలన్నిటినీ కలిగించాలనీ, ఋణ భారంనుంచి వారిని విముక్తి చేయాలనీకూడా ఆదేశిస్తున్నది.

సక్రమమైన పద్ధతిలో వ్యవసాయాభివృద్ధి సంస్కరణలు అమలు జరగాలంటే, ప్రపంచ బ్యాంకు మొదలైన అంతర్జాతీయ సంస్థలు పిసినిగా సహాయ పడడం అవసరం. గణితి ఆర్థిక సంఘం భారత ప్రతినిధి నారీల్వాలా చేసిన ఈ సూచనను ఆమోదించినందువల్ల మొదట ఈతీర్మానాన్ని ప్రతిపాదించిన దేశాలలో భారతదేశం లేకపోయినప్పటికీ, చివరకు చేరడం జరిగింది. ఈ తీర్మానం సాధారణంగా వెనుకబడిన దేశాలను దృష్టిలో పెట్టుకొని చేసిందే అయినప్పటికీ, ముఖ్యంగా ఆసియా రాజ్యాలకే వర్తిస్తుంది.

భారత ప్రభుత్వం దేశ ఆర్థిక వ్యవస్థలో భూస్వామ్య సంస్కరణల ప్రాధాన్యాన్ని గ్రహించకపోలేదు. జమీందారీల రద్దు కార్యక్రమం ఈ సంస్కరణలలో నిస్సంశయంగా ఒక మెట్టే. భారత ప్రతినిధి సమితి సంఘంలో చెప్పినట్లు ఒక్కొక రాష్ట్ర ప్రభుత్వమే ఈ కార్యక్రమంలో కొన్ని వందల కోట్ల ధనాన్ని పరిహారంగా ఇవ్వవలసి వస్తున్నది. పరిహారం సమస్యవల్లా, తదితర కారణాలవల్లా భూసంస్కరణల కార్యక్రమం దేశంలో జరగవలసినంత శీఘ్రంగా జరగడం లేదు.

ఆహార స్వయం సమృద్ధిని సాధించాలన్నా, ఇతర ఆర్థిక క్లిష్టపరిస్థితులను తొలగించాలన్నా భూ సంస్కరణలు అవశ్యం జరిపితీరాలని సమితి ఆర్థిక సంఘమే కాక, ప్రపంచ ఆహార సంస్థ డైరెక్టర్ జనరల్ డాడ్ మొదలైనవారు ఇదివరకే అనేకసార్లు హెచ్చరిక చేసి వున్నారు.

పంచవర్షప్రణాళికలో వ్యవసాయానికి ప్రథమస్థానం ఇచ్చిన భారత ప్రభుత్వం, రైతుకూ, రైతు అభివృద్ధికీ మధ్యవున్నాలాంఛన ప్రాయమైన ఆటంకాలను తొలగించి సామాజికోపేతమైన నిర్ణయాలకు రావాలి: త్వరిత గతిని దేశపురోభివృద్ధి సాధనకు అవసరమైన పునాదులను వేయాలి.

కొత్తశాసన సభ్యుల వాత సభ్యత్వము

భారతప్రభుత్వ ప్రకటన

ఢిల్లీ, జనవరి 10: భారత ప్రభుత్వము నేడు యీ క్రింది రీతిగా ఒక ప్రకటన చేసింది. ఇప్పుడు ఇండియా పార్లమెంటులోను రాష్ట్ర శాసన సభలలోను సభ్యులుగా నుండినట్టివారు భారత రాజ్యాంగ చట్టములోని 101 (2) నిబంధనమును, ఏకకాలమందు రెండు శాసన సభలలోని సభ్యత్వమును నిషేధిస్తూ భారత ప్రభుత్వాధ్యక్షుడు జారీచేసిన 2వ నియమాలమన్నూ గమనించ వలసినదిగా హెచ్చరిక చేయడమైనది.

ప్రస్తుతము ఇండియా పార్లమెంటులో సభ్యుడుగా నున్నట్టి వ్యక్తి కొత్త ఎన్నికలయందు ఏదైనా రాష్ట్ర శాసన సభకు సభ్యుడిగా ఎన్నుకోబడిన సందర్భంలో అతిడు ఆరీతిగా ఎన్నుకోబడినట్లుగా ఆ రాష్ట్ర గెజెట్టులో ప్రకటింపబడిన 14 దినములకు పిమ్మట ఆ వ్యక్తి ప్రస్తుతపు ఇండియా పార్లమెంటు సభ్యత్వము నుగోల్పోయిన వాడగును.

"ఏ" తరగతి రాష్ట్ర శాసన సభలలోగాని, "బి" తరగతి రాష్ట్ర శాసన సభలలోగాని ప్రస్తుతము సభ్యుడుగానున్న వ్యక్తి, కొత్త ఎన్నికలయందు ఇండియా పార్లమెంటు తాలూకు ప్రజాసభకు (దిగువసభకు) ఎన్నుకోబడిన సందర్భములో అతిడు ఆ రీతిగా ఎన్నుకోబడిన విషయము ఇండియా ప్రభుత్వ గెజెట్టులో ప్రకటింపబడిన 14 దినములకు పిమ్మట ఆ వ్యక్తి ప్రస్తుతపు రాష్ట్ర శాసన సభ్యత్వమును గోల్పోయిన వాడగును.

పర్షియా ప్రధాని హత్యకు కుట్ర

టెహరాన్, జనవరి 11: పర్షియా ప్రధాని డాక్టర్ మహమ్మద్ మొసాదిక్ హత్య చేయడానికి జరిగినకుట్ర బయటపడినట్లు ఇక్కడి వార్తా పత్రికలు నేటి ఉదయం ప్రకటించినవి. అందువల్ల పార్లమెంటు ప్రతినిధుల సభ సమావేశం జరిపే సమయానికి ముందుగానే ప్రత్యేకభద్రతాచర్యలుజరపడమైనది. అయినా ప్రతినిధుల సభ ఈ నోజున సమావేశం జరపలేదు. డాక్టర్ మొసాడెక్ కాని, ఆయన అనుయాయులు కాని ఈ సమావేశానికి హాజరుకాలేదు. కోరం లేకపోవడంచేత సమావేశం జరుగలేదు.

"నన్ను జారవిడుస్తున్నావా?"

బొంబాయి ఎన్నికల ఫలితాలుమాచి డాక్టర్ అంబేడ్కార్ విభ్రాంతుడైనాడు.

ఎన్నికలవ్యవహారంపై న్యాయస్థానాలకు అధికారం

సుప్రీంకోర్టులో ఇరుపక్షాల వాదనలు సమాప్తి

న్యూఢిల్లీ, జనవరి 10: ఎన్నికల వ్యవహారాలలో జోక్యం చేసుకునే అధికారం న్యాయస్థానాలకుఉన్నదా, లేదా అనే విషయంపై ఇండియా సుప్రీం కోర్టులో జరిగిన వాదోపవాదాలు ముగిసినవి. తీర్పు తరువాత చెప్పబడుతుందని సుప్రీం కోర్టు కాన్‌స్టిట్యూషన్ బెంచివారు ప్రకటించారు.

రాష్ట్ర శాసన సభలకు పోటీ చేయగోరిన ఇరువురు అభ్యర్థులు పెట్టుకున్న దరఖాస్తులపై కాన్‌స్టిట్యూషన్ బెంచివారు ఇంతవరకు విచారణ జరిపారు. ఆ ఇరువురు అభ్యర్థుల నామినేషన్లను రిటర్నింగ్ ఆఫీసర్లు నిరాకరించారు. వారు తమ తమ రాష్ట్రాలలో పెట్టుకున్న దరఖాస్తులను త్రోసివేస్తూ, ఎన్నికలలో జోక్యం చేసుకునే అధికారం న్యాయ స్థానాలకు లేదని మద్రాసు, పంజాబు హైకోర్టులుతీర్పు చెప్పినవి. అభ్యర్థుల తరపున వాదిస్తూ ఎన్నికల వ్యవహారాలలో జోక్యం చేసుకునే అధికారం న్యాయ స్థానాలకు ఉన్నదని న్యాయవాదులు శ్రీ ఎన్. ఆర్. అయ్యంగార్, శ్రీ అచ్యూతమేనన్‌గారలు సుప్రీం కోర్టుకు నివేదించారు. ఆవాదనను ఇండియా అటార్నీ జనరల్ శ్రీ ఎమ్. సి. సీటాల్వాడ్ తీవ్రంగా ప్రతిఘటించారు.

ఈ 2 దరఖాస్తులకు సంబంధించిన నియోజకవర్గాలలోను జనవరి 21వ తేదీలోగా పోలింగు జరుగనున్నది. అందువల్ల ఆతేదీ లోగా కోర్టు తీర్పు చెప్పవచ్చునని తెలుస్తున్నది.

హైద్రాబాదులో కమ్యూనిస్టులపై అంక్ష

వెల్లోడితో అజయఘోష్ సంభాషణ

హైదరాబాదు, జనవరి 10: భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి అజయ ఘోష్‌గారు ఇవాళ హైద్రాబాదు ముఖ్యమంత్రి వెల్లోడీగారిని కలుసుకొని అర్ధగంటసేపు సంభాషణజరిపారు. కమ్యూనిస్టు పార్టీపై ఉన్న ఆంక్షను తక్షణం ఎత్తివేయవలసిన అవసరాన్ని అజయ ఘోషుగారు వెల్లోడీగారికి విశదం చేసినట్లు తెలుస్తున్నది. ఈ ఎన్నికల్లో ఫ్రంట్ అభ్యర్థులు చాలమంది గెలుపులు తెలంగాణా కమ్యూనిస్టులను అభినందిస్తున్న దన్నందులకు ప్రత్యేకతా కార్డులకు అనికూడ ఆయన వెల్లోడీ గారితో వాదించినట్లున్ను, ఏమైనాసరే ఆయుధాలన్నీ అప్పగిస్తేనేగాని ఆంక్ష ఎత్తివేసే విషయం ఆలోచనకు ఎత్తుకోవడానికి వీలులేదని వెల్లోడీగారు నిక్కచ్చిగా చెప్పినట్లున్ను తెలుస్తున్నది.

దక్కన్ ఏర్ వేస్ కంపెనీలో లాంఛనపు సమ్మె

హైదరాబాదు, జనవరి 10: తాము కోరిన కరువుభత్యాన్ని పూర్తిగా ఇవ్వనందుకు అసమ్మతి తెలుపుటకై దక్కన్ ఏర్ వేస్‌లోని ఉద్యోగులందరూ (గురూస్తాలతోసహా) ఇవాళ రెండుగంటలపాటు లాంఛనపు సమ్మె జరిపారు. అందుమూలాన బొంబాయి, ఢిల్లీలకు వెళ్లవలసిన విమానాల ప్రయాణం 25 నిమిషాలసేపు ఆలస్యమయింది.

కాశింజ్వీ అస్వస్థత

సికిందరాబాదు, జనవరి 10: మాజీ రజాకార్ నాయకుడు కాశిం రజ్వీ నెస్తునుబంక విరేచనాలతో బాధపడుతున్నట్లు ఇవాళటి ప్రభుత్వ ప్రకటన ఒకటి తెలుపుతున్నది. వైద్యచికిత్సకు ఆయన నిరాకరించినట్లుకూడఅందులో ఉన్నది.

15 వ తేదీన గ్రామాం నివేదికపై చర్చ

పారిస్, జనవరి 11: డా॥ గ్రామాం కాశ్మీర్ సమస్యపై ప్రతిపాదించిన రెండవ నివేదికమీద భద్రతామండలి 15 వ తేదీ సవరిస్తూ ప్రారంభింపస్తుదని నుంచలి అధ్యక్షులు భారతీయ ప్రతినిధివర్గానికి నిన్న తెలియజేశారు.

కాండ్లా రేవుకు నేడు చేస్తున్న శంకుస్థాపన నవభారతమహాసౌధానికే

ప్రధాన మంత్రి పండిట్ నెహ్రూ అభిభాషణ

కాండ్లా, జనవరి 10: "ఈ రేవు శంకుస్థాపన నవభారత దేశశంకుస్థాపన భారతదేశ దారిద్ర్యాన్ని రూపుమాపే మహాకార్య మిది. ఇటుకలను పేర్చి మీరు ఈ రేవును నిర్మిస్తున్నారంటే నవభారతాన్ని నిర్మిస్తున్నా రన్న మాట." అని ప్రధాని పండిత నెహ్రూ గారుపశ్చిమతీరమునకచ్చిలో నిర్మింపబడుతున్న కాండ్లా హార్బరుకు శంకుస్థాపన చేస్తూ అన్నారు.

రవాణా శాఖమంత్రి శ్రీ గోపాలస్వామి అయ్యంగారు, రక్షణశాఖ ఉపమంత్రి మేజర్ జనరల్ హిమ్మత్ సింగ్ జీ, కమండోర్ లెయిలర్ మున్నగు వారితో కలిసి పండిత నెహ్రూ గారు నేటి ఉదయము భారతి యుద్ధ నావ 'రాజపుట్'లో వచ్చారు. కచ్చిమహారావు, కత్తూర్ భాయ్ లాల్ భాయ్ మున్నగు మహాశయులు నేకులు నెహ్రూ ప్రభృతులకు సుస్వాగత మిచ్చారు. పండితుడు పైని పలు అభివాదనలను స్వీకరించి, జాతీయ పతాకను ఎగురవేసి కాండ్లారేవుస్థానమునకు వెళ్ళి పశ్చిమతీరమున కరాచీతో సరితూగగల కాండ్లాహార్బరుకుశంకుస్థాపన చేశారు.

మహత్తరమైన ఇట్టి రేవుకు శంకుస్థాపన జరపడం తమకు అపరిమిత ఆనందము కలిగిస్తున్నదని చెప్పతూ పండితుడు ఇలా అన్నారు. "చాలా దూర దేశాలనుండి నావలు, స్టీమర్లు యీ రేవుకువస్తవి. మన నరకులు ఇతరదేశాలకు ఎగుమతి అవుతవి. మన వర్తక వ్యాపారాలు హెచ్చుతవి. ఇందువల్ల ముఖ్యంగా యీ రాష్ట్రప్రజలు లాభపడతారు. ప్రజలకు అనేక విధాలైన పనులు దొరుకుతవి. సాధారణంగా ఇట్టి కర్తవ్యమును నిర్వర్తించడం నాకు సంతోషం కలిగిస్తుంది. యావద్భారత దేశ చిత్రంలో అంతర్భాగంగా మా చిన్నపుడు యీ పంతొమ్మిదు యిసుకడిస్తుంది. నూతన భారత దేశానికి నేను శంకుస్థాపనచేస్తున్నాను. ఇది కేవలము ఒక పెద్ద అధికారికి సంబంధించిన పని మాత్రమే కాదు. ఇక్కడ వున్న ప్రతివారుదీనిప్రాముఖ్యాన్ని అవగాహనచేసుకొని తనకర్తవ్యాన్ని నిర్వర్తించాలి. ఇటుకలు పేర్చిమీరు ఈరేవును నిర్మిస్తున్నారంటే నవ భారత మును నిర్మిస్తున్నా రన్నమాట. లక్షలాది ప్రజలు నూతన భారతి నిర్మాణము నందు నిమగ్నులై వుండడం చూస్తే మనస్సు ఉప్పొంగుతుంది. భవిష్యత్తును గూర్చి తలపోసినప్పుడు, ఇప్పుడు ఊసర క్షేత్రంగావున్న భూమి ముందు రేవుట్లావుంటుందో తలపోసినప్పుడు ఉత్సాహం కలుగుతుంది. ప్రస్తుత కష్టాలవల్ల మనస్వప్న ప్రపంచంలో వున్న ఉజ్వల భవిష్యత్తును మరుగుపరుచుతుంటాయి. కాని మనము అనేక కష్టాలకు తిట్టుకొని నిలువగలిగాము. ఎట్టికష్టాలకు మనం లొంగము. మన స్వప్నాలు మన జీవితకాలంలో కార్యరూపం దాల్చకపోవచ్చును. కాని అందుకు కృషిచేశామని, మహత్తర మైన నిర్మాణానికి పునాదులు వేశామని మనము సంతృప్తి పడవచ్చును"

చరిత్రాత్మకమైన విషయము

విభజనవల్ల రెండు రేవులను, కరాచీ చిట్టగాంగులను, మనము పోగొట్టుకొనడంవల్ల పశ్చిమ తీరంలో ఒక గొప్పరేవును నిర్మించడం అవసరమైందని చెప్పుతూ రవాణా శాఖ మంత్రి శ్రీ గోపాలస్వామి అయ్యంగారు ఇలా అన్నారు: ఈరేవు గొప్పదైతే భారత దేశాన్ని సౌభాగ్యవంతం చేయడానికి సాధనభూతి మవుతుందనడానికి యెట్టి సందేహము లేదు. భారత దేశ ఇతిహాసంలో ఇది అత్యంత చరిత్రాత్మకమైన విషయము. ప్రజలకు రాకపోకల సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వంవారు రైల్వేల అభివృద్ధికి సాలుకు 60, 70 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టుతున్నారు. కొన్నేళ్లయిన తరువాత 400 కోట్లు ఖర్చు పెట్టుతారు. తూర్పు పశ్చిమ తీరాల్లో గొప్ప రేవులను నిర్మించడానికి ప్రభుత్వంవారు కృషి చేస్తున్నారు. వీటికి అనేక కోట్ల రూపాయలు ఖర్చవుతవి. ఇప్పుడు రెండు గొప్ప రేవులు గోవా, పుదుచ్చేరీలు ఇతరుల చేతులలో వున్నవి. కాలక్రమేణ అవి మన చేతులలోనికి తిప్పకతప్పవు. నేను ఉద్యోగము నుండి విరమించు కొనడానికి పూర్వం ఈ ఉత్సవంలో పాల్గొనడం నాకు అపరిమితమైన సంతోషం కలిగిస్తున్నది. నెహ్రూగారు జరిపిన ఈ శంకుస్థాపనోత్సవం చిరస్మరణీయంగా వుంటుంది.

నూతన కాండ్లా రేవు ప్రాశస్త్యం విషయమై కస్తూరిభాయ్ లాల్ భాయ్‌గారు ప్రస్తావిస్తూ ఈరేవు నిర్మాణము గాంధిమహాత్ముడికి, పటేల్ పటేలుకు అత్యంత ప్రియమైనదని చెప్పుతూ ఈ యిద్దరు మహాశయులు యిప్పుడు లేనందుకు దుఃఖించారు. ఈ శంకుస్థాపనకు నెహ్రూగారు జరపడం సముచితంగా వున్నదన్నారు.

కాంగ్రెసుపై హరిజన వృద్ధు భక్తి విశ్వాసాలు

ఏమైనాసరే ఆ మహాసంస్థకే వోటుచేస్తానని పట్టుదల

భద్రాచలం, జనవరి 11: హైదరాబాదు సంస్థానం లోని వేమూరు నియోజకవర్గంలో నిన్నటిదినం జరిగిన పోలింగులో నూటికి 75 దాకా వోట్లుపడ్డాయి. పంటీ, గుడ్డి, ముపలీ ముతకా కూడా పోలింగులో ఉత్సాహంతో పాల్గొన్నారు. కూకునూరు పోలింగుస్టేషనుకు ఒకగ్రుడ్డి హరిజన వృద్ధు 80 ఎండ్లవాడు అన్నంగా ఇదే పనిమీద 10 మైళ్ళ దూరాన్నుంచి నడుచుకుంటూ వచ్చాడు. అతని పేరు కందిమళ్ళ వీరయ్యఅట. కాంగ్రెస్‌కు వోటుచేయడానికి తాను వచ్చానని, ఇందువిషయమై ఎట్టి ప్రమాదాన్ని ఎదుర్కొనడానికైనా తాను సిద్ధమనీ తమజాతి అభ్యుదయానికి ఆమహాసమైన సేవచేసిన ఆ మహాసంస్థకు వోటుచేయడం విషయంలో ఎన్నికష్టాలైనా పడతానని అతడు చెప్పాడు.

ఓటుచేయడానికి మనుమని పంపిన తాత

పాటియాలా, జనవరి 10: తన తరపున తన మనుమడు ఎనిమిదేండ్ల పిల్లవాడు ఓటు చేయడానికి పోలింగు ఆఫీసరు అనుమతించలేదని ఒకవృద్ధుడు పి. టి. ఐ. విలేఖరితో చెప్పుకున్నాడు.

పోలింగుబూత్ వద్ద చాల పొడవైన 'క్యూ' ఏర్పడింది. మండుటెండ ఈ అవస్థ పడలేక ఆకాస్తపని చేసిరావడానికి మనుమని నియోగించిన వృద్ధుని ప్రయత్నం సఫలం కాలేదు.

* * *

ముజఫర్ పూరులో అక్రమంగా బాలట్ కాగితాలు తినవద్దఉంచుకున్న ఒకవ్యక్తిని పోలీసులు నిన్న అరెస్టు చేశారు.

* * *

ఓటర్లను తన కౌరులో పోలింగు బూత్ వద్దకు తీసుకొని వెళ్ళిన సేరంపై బీహార్ శాసనసభకుపోటీచేస్తున్న కాంగ్రెసు అభ్యర్థి శ్రీ మునీ రాయ్ సప్తానాను పోలీసులు అరెస్టుచేసి, ఆతరువాత జామీనుపై విడుదలచేశారు.

తెనాలిలో పోలింగ్

తెనాలి, జనవరి 11: ఇక్కడ పోలింగ్ నేటివుదయం 7 గంటలకు ఆరంభమైంది. పరదాలు వేసుకొన్నవారితో సహా ఎందరో స్త్రీలు తమ ఓటును వేయటానికి వస్తున్నారు. ఒకవంకను చలిగాలి వేస్తున్నా ఓటర్లంతా వచ్చి పోలింగ్ బూతులఎదుట బారులు తీరి నిలుచుంటున్నారు. సదువలేని ముగ్గురు ముసలమ్మలుసహా దేకుతూ వచ్చారు. పోలింగ్, పోలీసు బందోబస్తు ఏర్పాట్లు నిర్విఘ్నంగా వున్నాయి. మధ్యాహ్నంలోగా పట్టణంలో మొత్తం ఓటర్ల లో 40% ఓట్లు పడినట్లు తేలింది. (స్వ. వి.)

నగరంలో పోలింగు

చురుగ్గా ప్రశాంతంగా జరిగింది

మదరాసు, జనవరి 11: మదరాసు నగరంలో గల అసెంబ్లీ నియోజకవర్గములకు చాకలిపేట, చూళై, పెరంబూరు లందు యీదినం జనరలు ఎన్నికల పోలింగ్ బాలాట్లలో చురుకుగాను ప్రశాంతంగాను జరిగింది. ఈ మూడు నియోజకవర్గాలలో మొత్తంమీద 13 పోలింగ్ స్టేషనులలో 313 పోలింగ్ బూతులున్నాయి. అధికారులు యీ స్థలాలలో పోలింగుకు తగు ఏర్పాట్లను చేశారు. చాకలిపేట, పెరంబూరు, చూళై ప్రాంతాలు విశేషంగా కార్మికజనం ఉండేస్థలాలు. ఈ నియోజకవర్గాలలోని వయోజనులైన ఓటరు 10 మంది సభ్యులు అసెంబ్లీకిని, యిద్దరు సభ్యులు పార్లమెంటుకు ఎన్నుకోటానికి ఓటు వేశారు.

నగర పొరుగుప్రాంతాలైనపైదాపేట పాన్నేరి నియోజకవర్గాలలో సయితం యీ వారే పోలింగ్ జరిగినది. పాన్నేరిలో నెపబ్లికనుపక్షాన మంత్రి శ్రీ యం. భక్తవత్సలంగారు కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేస్తున్నారు.

నగరంలో యితర ప్రదేశాలందలి ప్రజలు ఒకవైపు పెలవులోజున సుఖముగా ప్రొద్దుగడుపుతూ ఉండగా పెరంబూరు టెక్స్‌టైలుమిల్లు, రైల్వే కార్మికప్రాంతాలలో పోలింగు చురుకుగా జరుగుతూవచ్చింది. పురుషులకన్నా స్త్రీలే ఎక్కువమంది ఉత్సాహంతో ఓటుచేశారు. మధ్యాహ్నం 12 గంటలపుడు పై నియోజకవర్గాలలో దాదాపు నూటికి 40 మంది వంతున ఓట్లుపడినవి. దీర్ఘమైన వరుసలుగా స్త్రీలు పురుషులు క్రమ అనకుండా నిలిచి ఓట్లు వేసి వెళ్ళారు.

చూళైప్రాంతంలో ఉదయ మున పోలింగ్ కొంత మందంగా ఉండింది. నూటికి 15 మంది వంతున మాత్రమే వచ్చి వోటుచేశారు. కార్మికస్త్రీలు, సామాన్యకుటుంబాల స్త్రీలు తమ కుండే వోటుహక్కును ఉత్సాహముతో చలాయించారు. ఒకటి రెండు పోలింగ్ స్టేషనులలో తప్ప చాలా వరకు అన్నివోట్లు పోలింగు ప్రశాంతంగానే జరిగింది. అన్నిస్థలాలలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయబడింది. అభ్యర్థుల తరపున ఏజెంట్లు ఓటర్లను తమ అభ్యర్థికి ఓటు వేయమని కోరడం జరగకపోవడం యీ ఎన్నికలలో ఒక విశేషము.

పైదాపేట పాన్నేరి నియోజకవర్గాలలో కూడా పోలింగ్ చురుకుగా పాగినట్లు వార్తలు అందినవి. పాన్నేరిలో మంత్రి భక్తవత్సలంతో యిద్దరు స్వతంత్రులు పోటీచేస్తున్నారు.

చాకలిపేట నియోజకవర్గమున తిరువత్తియూరు హైరోడ్డులో నోక పోలింగ్ స్టేషనువందు స్త్రీలు పెండెడ్డు ఓట్లు ఎక్కువగా యిచ్చారు. కమ్యూనిస్టుఏజెంట్లు యీ ఓటింగుపద్ధతి పందర్భమున ఆక్షేపణతెలిపి గలభాచేయగా పోలింగ్ ఆఫీసరు పోలీసు సహాయ్యము రప్పించవలసి వచ్చినట్లు తెలుస్తోంది. ఒక పోలింగ్ స్టేషనులో ఒకఓటరు బాలెటుపత్రాన్ని బదులు గుర్తుపత్రాన్ని బాలెటుపెట్టెలో పడవేయడం మరొకరు పార్లమెంటు బాలెటుపత్రాన్ని చించిపారవేయడం జరిగింది. ఒకచోట లేచి నడవలేని ఒక కృష్ణుగారి ఓటు చేయవచ్చి తిన్ను ఓటు చేయనివ్వవలసినదని కోరాడు. పోలింగ్ ఉద్యోగులు కొంత అయిష్టంగా సున్నా వాడు ఓటుచేసి వెళ్లాడు.

చాకలిపేట అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 77709 ఓటర్లున్నారు. 13 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. పెరంబూరులో మొత్తం 62038 ఓటర్లు కలరు. 8 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. 66189 ఓటర్లున్న చూళైలో 14 గురు పోటీ చేస్తున్నారు.

పార్లమెంటుస్థానానికి 12 మంది అభ్యర్థులున్నారు. అందులో శ్రీ పి. నటేశన్‌గారు, (కాం) శ్రీ యస్. గురుస్వామి (స్వ) కలరు.

అంగ్లో - ఈజిప్షియన్ తగాదా

అమెరికా సూచనకు బ్రిటన్ నిరాకరణ

న్యూయార్కు, జనవరి 11: ఈజిప్టుతో తగాదా పరిష్కరించుకునే ప్రయత్నంలో ఈజిప్టు రాజు ఫరూక్‌ను సూడాన్ రాజుగా గుర్తించాలంటూ అమెరికా చేసిన సూచనపట్ల బ్రిటిష్ విదేశాంగమంత్రి ఆంథోనీ ఈడెన్ అసమ్మతి వెలిబుచ్చినట్లు తెలుస్తున్నది.

అమెరికా విదేశాంగమంత్రి డీన్ ఎచిసన్‌తో ఈడెన్ రెండు రోజుల పాటు జరిపిన సంభాషణలు నిన్న సమాప్తమైనవి. ఆ ఉభయులు నిర్ణయాలేమీ తీసుకొనకపోయినప్పటికీ వారి సంభాషణలు చాలవరకు సఫలమైనవని విదేశాంగశాఖ ప్రకటించినది.

ఎచిసన్‌తో ఈడెన్ జరిపిన ఆఖరి సమావేశంలో విదేశాంగశాఖ రిపబ్లికన్ సలహాదారు జాన్ ఫాస్టర్ డ్యూల్సు కూడా పాల్గొన్నారు.

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు

(1 వ పేజీ తరువాయి)

జకవర్గంనుంచి రాష్ట్ర శాసనసభ స్థానానికి, కృషికర్ లోక్ పార్టీ అభ్యర్థి కె. వి. రామేశంగారు ఎన్నికైనారు. ప్రస్తుత శాసనసభలో సభ్యుడు కాంగ్రెసు అభ్యర్థి అయిన భూపతిరాజు సత్యనారాయణరాజాగారు ఓడిపోయినారు.

నియోజకవర్గం ఓటర్లు	67,363
పోలైన ఓట్లు	34,423
కె. వి. రామేశం (కృషిక్)	16,168
బి. సత్యనారాయణరాజు (కాం)	8,849
మంచంభొట్ల నరసింహమూర్తి (కె. యం. పి.)	6,473
బిల్లా పరదేశినాయుడు (స్వ)	2,918
చెల్లని ఓట్లు	35

పరదేశినాయుడుగారికి డిపాజిట్ పోయింది.

యలమంచిలి (కృషిక్)

విశాఖజిల్లాకు చెందిన యీ నియోజకవర్గంనుంచి, రాష్ట్ర శాసనసభా స్థానానికి కృషికార్ లోక్ పార్టీ అభ్యర్థి పప్పల బాపన్నాయుడుగారు ఎన్నికైనారు.

నియోజకవర్గం ఓటర్లు :	75,984
పోలైన ఓట్లు	33,980
పప్పల బాపన్నాయుడు (కృషిక్)	17,193
మిస్సుల సూర్యనారాయణ మూర్తి (కాం)	11,536
ఓరుగంటి సోమసుందరం (స్వ)	10251.

గుంటూరు (ప్రజాపార్టీ)

ఈ నియోజకవర్గం నుంచి రాష్ట్ర శాసనసభా స్థానానికి ప్రజాపార్టీఅభ్యర్థి పడింపల్లి వెంకట లక్ష్మీ నరసింహారావుగారు ఎన్నికైనారు. పోటీచేసిన వారిలో యిద్దరు స్వతంత్రఅభ్యర్థులకు డిపాజిట్ పోయింది.

నియోజకవర్గ వోటర్లు	76,636.
పోలైనవోట్లు	47,949.
పడింపల్లి వెంకట లక్ష్మీ నరసింహారావు (కె. ఎం. పి)	14,447.
ఎంగలశెట్టి తిరుపతియ్య (కమ్యూ)	11,704.
మేదూరి నాగేశ్వరరావు (కాం)	11859.
దూపగుంట్ల నారాయణ మూర్తి (స్వ)	8603.
డా॥ ఆమంచర్ల శేషాచలపతిరావు (స్వ)	1006.
డి. ప్రసాదరావు (స్వ)	880.

చలపతిరావు, ప్రసాదరావు గారలకు డిపాజిట్ పోయింది.

పొన్నూరు (కమ్యూనిస్టు)

గుంటూరు జిల్లాకు చెందిన యీ నియోజకవర్గంనుంచి, రాష్ట్ర శాసనసభకు కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి కొల్లా వెంకయ్యగారు ఎన్నికైనారు. ఈయన గారితో పోటీ చేసినవారిలో కాంగ్రెసు అభ్యర్థి సహా అందరికీ డిపాజిట్ పోయింది.

నియోజకవర్గం ఓటర్లు	73206
పోలైన వోట్లు	54285.
కొల్లా వెంకయ్య (కమ్యూ)	20054
గోగినేని లక్ష్మీనారాయణ (కృషిక్)	11240
అంబటి తిరుపతిరాయుడు (కె. యం. పి.)	9059
రామినేని నారాయణ (కాం)	8140
పి. వి. కృష్ణయ్యచౌదరి (స్వ)	3396
బోయనపల్లి ఆనందరావు (స్వ)	1591
తోటపల్లి జాకోబ్ (స్వ)	85

కె. యం. పి. కాంగ్రెసు అభ్యర్థులకు మిగిలిన స్వతంత్రులకు డిపాజిట్ పోయింది.

సత్తెనపల్లి (స్వతంత్ర)

గుంటూరు జిల్లాకు చెందిన యీ నియోజకవర్గంనుంచి రాష్ట్ర శాసనసభా స్థానానికి స్వతంత్ర అభ్యర్థి వావిలాల గోపాల కృష్ణయ్యగారు ఎన్నికైనారు. నియోజకవర్గం ఓటర్లు 64,122. పోలైనవోట్లు 48,957.

వావిలాల గోపాలకృష్ణయ్య (స్వ)	18,205
జెట్టి అంకమ్మ (స్వ)	10,856
ఆరె పీరారెడ్డి (కాం)	9,157
పాతకమూరిఅంతయ్య (స్వ)	3,031
తురగా విశ్

కేంద్ర, రాష్ట్ర శాసన సభల్లో సభ్యత్వం

న్యూఢిల్లీ, జనవరి 10: ఏ. బి. తరగతి రాష్ట్రాల శాసనసభల్లో సభ్యులుగా ఉన్నవారు పార్లమెంటుకు ఎన్నిక అయినా, ప్రస్తుత పార్లమెంటు సభ్యులుగా ఉన్నవారు ఆ రాష్ట్ర శాసనసభల్లో దేనికయినా ఎన్నికలో బడినా, ఫలితం గెజెట్‌లో ప్రకటించబడ్డ 14 రోజులలోగా ఒక స్థానాన్ని వదులుకోవకపోతే పాత స్థానాన్ని గోల్పోతారని కేంద్ర ప్రభుత్వం నేడొక హెచ్చరిక చేసింది.

రేడియో

జనవరి 13 ఆదివారం

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 మద్రాసు (బి) వరె 7-30 మద్రాసు (ఎ) వరె 8 ఆంగ్లమున వా॥ 10-10 నుండి 12-15 వరకు క్రికెట్ స్కోరు సమీక్ష రిలే.

మ॥ 1 మద్రాసు వరె 1-30 మద్రాసు (ఎ) వరె 1-40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 2 30 క్రికెట్ స్కోరు సమీక్ష రిలే 4 బొమ్మరిల్లు నిర్వహణ ఏడిద కామేశ్వరరావు పిఱుపుపాట సంక్రాంతి బొమ్మలు రూపకం సంక్రాంతి పాటలు పాట తపాలంనుంచి చిలుకపలుకులు సెంపుపాట 4 30 క్రికెట్ స్కోరు సమీక్ష రిలే.

సా॥ 5-30 పట్నాల పల్లారావు క్లారినెట్ 5-50 ఉపద్రష్ట సుబ్రహ్మణ్యశాస్త్రి 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6-20 గీతమంజరి (రి) ఘంటసాల వెంకటేశ్వరరావు 6-3 గ్రామస్థుల కార్యక్రమం వల్లెటూరిపిల్ల గీతికాకథ 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం పల్లటూరిపిల్ల రెండవభాగం 7-30 పట్నాల పల్లారావు క్లారినెట్ 7-45 ఎకరంపీరు ఆహారపు విలువలు ప్రసంగ ఎన్. జగన్నాథం 8 రాష్ట్రపతి ఆనందకృష్ణశర్మ 9 ఆంగ్లమున వా॥ 9.15 శ్రోతలు కోరిన రికార్డులు 9 30 ముగింపు.

మద్రాసు (ఎ)

ఉ॥ 7 ప్రాగతము 7-30 ఉదయగానము (రి) 8 ఆంగ్లమున వా॥.

మ॥ 1 ఏ దూరామణి ఆర్కెస్ట్రానిహా 1 30 గీతమంజరి (రి) 1-40 హిందీలో వా॥ 1 50 ఎలిం వ గీతం (రి) 2-14 గానమంజరి (రి) 2 30 చెండు తమిళ గీతికాగుచ్ఛము తిరువినుండి 3 ఎస్. బాలసుబ్రహ్మణ్యం 4 మలయాళమున రూపకము 4-15 కన్నడమున వాటక 4-30 పాశ్చాత్య సంగీతం (రి).

సా॥ 5 30 తిరువాడి ఎన్. కృష్ణమూర్తి 6 ఆంగ్లమున వా॥ 6 10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6-15 ఎం. ఎస్. కాంతిమతి 6-45 టి వి శ్రీనివాసాచారియర్ 7-30 గీతమంజరి (రి) 7-45 (బి) వరె 9 ఆంగ్లమున వా॥ 9 15 వి రాజంఅయ్యర్ 9-45 పాశ్చాత్య సంగీతం (రి) 10 30 ముగింపు.

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 ఉదయగానము (రి) 7 30 తమిళమున పిల్లల కార్యక్రమం 8 (ఎ) వరె

మ॥ 1 (ఎ) వరె 1-30 ఆంగ్లమున వా॥ 1 40 పిలిం సంగీతం (రి) నవలోకం తాళాసేత 1-50 తెలుగున వా॥ 2 వేణువు విలియు విద్వాంసుడు 2-15 అవధానుపు నిర్వహణ న్యాపతి రాఘవరావు 3 (ఎ) వరె 4 కదంబం (రి).

సా॥ 5 30 (ఎ) వరె 6-15 సాయం సంగీతం (రి) 6 30 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగున వా॥ 7 15 గ్రామస్థుల కార్యక్రమం 7 30 (ఎ) వరె 7-45 ఎస్. లలిత 8-15 వెల్లూర్ ఆర్. కె. శ్రీరాములు వయొలిన్ 9 (ఎ) వరె 9-45 శ్రోతలు కోరిన రికార్డులు 10 30 ముగింపు

హైదరాబాద్

ఉ॥ 7 తెలుగు వా॥ 7-15 తెలుగు హిందీలో వేణుకార్యక్రమ సమీక్ష 7-30 జయలక్ష్మి సంతానం 7 50 ఎం. ఎస్. రామారావు (రి) 8 [illegible] వా॥ 8-15 గీతాంజలి (రి) 8-30 [illegible] పాశ్చాత్యము 8-45 రమవీరసింగ్ 9-15 [illegible] సంగీతమను పాల్గొనువారు వి. త్యాగరాజు, కె ఆర్ గోదావరి, కె. ఆర్. ప్రేమ [illegible] జయలక్ష్మి ఎస్ లలిత, కె. లలిత [illegible], ఎస్ [illegible] నేశ్వరి, ఎస్. కనకం.

మ॥ 12 30 గీత (రి) 1 హిందీలో పిల్లల కార్యక్రమం 1-30 ఆంగ్లమున వా॥ 1.40 సంగీతమత (రి) 1-50 తెలుగున వా॥.

సా॥ 5-30 మహారాష్ట్రమున కార్యక్రమం 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు 6-20 టైనన్ ఆర్డిక 6-35 అన్‌కాష్ఠమిలా 6 45 గ్రామఫోన్ శ్రీకృష్ణ గారడీ హరికథ కాలక్షేపం లక్ష మద్రహ్మణ్యం 7 తెలుగున వా॥ 7 15 గ్రామఫోన్ శ్రీకృష్ణ గారడీ రెండవ భాగం విశేషాలు హర్కెట్టు ధరలు వాతావరణము 8-15 ప్రసంగం 8-30 రమవీరసింగ్ 8 45 సితార్ వాద్యము 9 ఆంగ్లమున వా॥ 9-15 హిందీలో వా 9 30 జయలక్ష్మి సంతానం 10 15 ముగింపు

ప్రకటన

సికిందరాబాదులో (Secunderabad) మా ఆంధ్ర దైనిక, సచిత్రవార భారతి మాసపత్రికలను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు శ్రీ B. నందీశ్వరరావుగారి స్థానే శ్రీ G. లక్ష్మీపతి గారిని (Nanda News Paper Agency) సుల్తాన్ బజార్ - నియమించడమైనది.

మేనేజరు. ఆంధ్రపత్రిక.

ఆంధ్రజిల్లాలలో ఎన్నికల రోజువారీ ఫలితాలు

జిల్లా		కాంగ్రెసు [149]	ప్రజాపార్టీ [79]	కృషికార్మిక పార్టీ [61]	కమ్యూనిస్టు పార్టీ [61]	సోషలిస్టు పార్టీ [53]	నిమ్నజాతుల ఫెడరేషన్ [53]	ఇతర పార్టీలు [10]	స్వతంత్రులు [338]	మొత్తం (పార్లమెంటు)
పార్లమెంటు !	30	1	—	—	...	—	—	—	1	2
రాష్ట్ర అసెంబ్లీ :		...	—	—	...	—	—	—	—	—
1. శ్రీకాకుళం	15	...	—	—	...	—	—	—	—	—
2 విశాఖపట్టణం	14	...	—	3	...	—	—	—	—	3
3 తూ.గోదావరి	16	3	1	1	1	—	1	—	—	7
4. ప. గోదావరి	12	...	—	—	...	—	—	—	—	—
5. కృష్ణా	12	...	—	—	...	—	—	—	—	—
6. గుంటూరు	18	...	2	—	3	—	—	—	2	7
7. నెల్లూరు	13	3	2	—	3	—	—	—	—	8
8 చిత్తూరు	12	...	—	1	...	—	—	—	—	1
9. కడప	8	...	—	—	...	—	—	—	—	—
10. కర్నూలు	8	...	—	—	...	—	—	—	—	—
11. బళ్లారి	8	4	—	—	...	—	—	—	2	6
12. అనంతపురం	9	...	—	—	...	—	—	—	—	—
13. మద్రాసు	8	...	—	—	...	—	—	—	—	—
మొత్తం సీట్లు : (అసెంబ్లీ)	153	10	5	5	7		1		4	32

ఎన్నికల రోజువారీ ఫలితాలు

		కాంగ్రెసు	సోషలిస్టు	ప్రజాపార్టీ	జనసంఘం	యునైటెడ్ ఫ్రంటు	కమ్యూనిస్టు	సోషలిస్టు (ప్రజాతంత్ర)	కృషికార్మిక	షెడ్యూల్డ్ కాస్ట్ ఫెడరేషన్	స్వతంత్రులు	ఇతరులు	మొత్తం
పార్లమెంటు													
ప్రజాప్రతినిధులసభ		22	...	2	...	3	—	...	...	...	3	1	31
రాష్ట్ర అసెంబ్లీలు													
మద్రాసు	375	36	1	8	...	...	11	...	5	1	12	11	85
హైద్రాబాద్	175	42	6	...	...	...	—	24	...	3	7	6	88
మైసూరు	99	3	...	...	...	...	—	...	...	...	...	...	3
ఒరిస్సా	140	15	2	...	...	...	1	...	...	...	5	9	32
మధ్యప్రదేశ్	232	68	1	3	...	...	—	...	...	...	12	1	85
ఉత్తరప్రదేశ్	430	...	...	...	...	...	—	...	...	...	...	...	...
వింధ్యప్రదేశ్	60	...	...	...	...	...	—	...	...	...	...	1	1
హిమాచల్	36	24	...	3	...	...	—	...	...	1	8	...	36
బొంబాయి	315	31	3	...	...	...	—	...	...	1	1	3	39
బీహారు	330	1	...	...	...	...	—	...	...	...	...	...	1
అస్సాం	108	6	...	...	...	...	—	...	...	...	1	1	8
ప. బెంగాల్	238	1	...	...	...	...	—	...	...	...	...	...	1
కూర్గు	24	...	...	...	...	...	—	...	...	...	...	...	...
ఢిల్లీ	48	1	...	...	1	...	—	...	...	...	...	...	2
మధ్యభారత్	99	1	...	...	...	...	—	...	...	...	...	...	1
వింధ్యూ	60	...	...	1	...	...	—	...	...	...	...	...	1
పంజాబ్	126	1	...	...	...	...	—	...	...	...	...	...	1
రాజస్థాన్	160	7	...	...	...	...	—	...	...	...	...	...	7
సౌరాష్ట్ర	60	3	2	...	...	...	—	...	...	...	...	...	5
తిరువాన్కూర్-కొచిన్	108	44	12	...	...	28	—	...	...	...	11	9	104
భోపాల్	30	1	...	...	...	...	—	...	...	...	...	...	1
మొత్తం		307	27	17	1	31	12	24	5	6	60	42	532

గౌ॥ హెచ్. సీతారామరెడ్డి విజయావకాశం

బళ్ళారి, జనవరి 11: కర్నూలు నియోజకవర్గం నుండి పార్లమెంటు స్థానానికి కాంగ్రెసుఅభ్యర్థిగా పోటీ చేస్తున్న మద్రాసురాష్ట్ర రెవిన్యూ మంత్రి హోలూరామ్య సీతారామరెడ్డి గారు పెద్దమెజారిటితో గలిచేనూచన కన్పిస్తూంది.

ఈ నియోజకవర్గం ఓట్లలెక్కింపు ఆదోనిలో ప్రారంభమైంది. ఇంకా లెక్కసాగుతూంది. ఇక్కడ అయిదు గురు అభ్యర్థులు పోటీచేశారు. వారిలో గాది లింగనగౌడ్ (స్వతంత్ర) కు 57500, సోషలిస్టు అభ్యర్థి వాడిముల్ల పయ్యాడ్‌కు 15 వేలకు కొంచెంపైగా వచ్చాయి. పోతే యింకాపోలిస్తే ఓట్లలో యింకా 1,37,000 ఉన్నాయి. ఈ 137 వేల ఓట్ల హెచ్. సీతారామరెడ్డిగారు, మిగతాయిద్దరుఅభ్యర్థులు పంచుకోవాల్సిఉన్నది. ఇప్పటికి శ్రీ సీతారామరెడ్డిగారికి 59 వేలు వచ్చివచ్చినవి. ఇంకా ఒక తాలూకా పోట్లలెక్కించాలి. ఈ యిద్దరిలో ఒకరు కృషికార్ పార్టీ అభ్యర్థి. ఈ యిద్దరికి సోషలిస్టుపార్టి అభ్యర్థికి ఎక్కువఓట్లురావని అనుకొంటున్నారు. మొత్తంమీద సీతారామరెడ్డిగారు పెద్దమెజారిటితోనే గెలువవచ్చు.

మధుర పార్లమెంటు స్థానాలకు కాంగ్రెసు ఎన్నిక

మధుర, జనవరి 10: మధుర పార్లమెంటు నియోజకవర్గంలో, జనవరి 8జరుగ్గుడు స్థానాలకు కాంగ్రెసు అభ్యర్థులు ఎన్నికైనారు. ఈ నియోజకవర్గం ఓటర్ల సంఖ్య 7,56,076 ఇందు దాదాపు 4 లక్షల ఓట్లు పోలైనాయి.

అధికారరీత్యా ఎన్నిక ఫలితం ప్రకటింపబడలేదు.

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు

(2 వ పేజీ తరువాయి)

కట్టకడపటి అభ్యర్థికి డిపాజిట్ పోయింది.

తిరువణ్ణామలై (కాంగ్రెసు)

ఉత్తరఆర్కాట్ జిల్లాకు చెందిన ఈ ద్విసభ్యనియోజకవర్గంలో రాష్ట్ర శాసనసభకు ఉన్న రెండు స్థానాలకు కాంగ్రెసు అభ్యర్థులు ఎన్నికైనారు.

నియోజకవర్గం వోటర్లు 14057. పోలైనవోట్లు 104560.

జనరల్ :—

రామచంద్రారెడ్డి (కాం) 21579.
పడివేలుగౌండర్ (కమ్యూ) 18183
టి. వి. జేవరాజ మొదలియార్ (స్వ) 14970.
మాణిక్యవేలు మొదలియార్ (స్వ) 5304.
రాజగోపాల నాయుడు (హిందూ మహాసభ) 3009.
పెట్టరాయగౌండర్ (స్వ) 2908.

రిజర్వుడు:—

తింగవేలు (కాం) 18895
రాఘవుడ్ (కామ్‌కోటలు) 9620
సంతానం (షె. తి. పె) 6195
పాన్నుస్వామి (స్వ) 2262
అయ్యాదురుగైపిళ్లై 1635

మాణిక్యవేలు మొదలియార్ రాజగోపాలనాయుడు కిటరాయగౌండర్ అయ్యాదురైపిళ్లై పాన్నుస్వామి సంతానంగారలకు డిపాజిట్ పోయింది.

హోసూరు (స్వతంత్ర)

సేలంజిల్లాకు చెందిన ఈ నియోజకవర్గంనుంచి, రాష్ట్రశాసనసభ స్థానానికి స్వతంత్ర అభ్యర్థి యం. మునిరెడ్డి ఎన్నికైనారు.

నియోజకవర్గం ఓటర్లు 83284 పోలైనవోట్లు 32719.

యం. మునిరెడ్డి (స్వ) 17850
కె. అప్పారావుపిళ్లై (కాం) 13863
కె. శామన్న (కె. యం. పి) 1406

శామన్నకు డిపాజిట్ పోయింది.

మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ విజయం

(1 వ పేజీ తరువాయి)

టించబడ్డది. ఆ ఒక్కటి గణతంత్రపరిషత్ కిపోటలంవల్ల ఆ పార్టీబలం ఆరింటికి పెరిగింది. తెలిసిన 30 స్థానాల్లో కాంగ్రెసుకు 15 స్థానాలు వచ్చినవి.

బోరాపుట్ షెడ్యూల్డ్ జాతుల స్థానంనుంచి గంగామాదురీగారు గణతంత్రపరిషత్ అభ్యర్థిగా ఎన్నిక అయినారు.

ముఖ్యమంత్రి ఎన్నిక ఫలితం ప్రకటన

కటక్, జనవరి 11: ఒరిస్సా కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి నవకృష్ణ చౌధరిగారు బార్పాశానుంచి శాసనసభకు ఎన్నిక అయినట్లు నేడు అధికారరీత్యా ప్రకటించబడ్డది.

తిరువాన్కూర్-కొచిన్

ట్రివేండ్రం, జనవరి 10: నేడు తిరువాన్కూర్ కొచిన్ శాసనసభకు మరి మూడు స్థానాల ఫలితాలు ప్రకటించబడినవి.

యునైటెడ్ ఫ్రంట్ బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి అవిరతారక్ గారు ఆరూర్ నుంచీ, స్వతంత్ర అభ్యర్థి వడుపీస్ గారు కొత్తుమంగళంనుంచి, తిరువాన్కూర్ తమిళ కాంగ్రెసు అభ్యర్థి నూర్ మహమ్మద్ గారుకల్‌కుళంనుంచి ఎన్నిక అయినారు. మొదటి రెండు స్థానాలలో నూ ప్రస్తుత శాసనసభ్యులుగా ఉన్న కాంగ్రెస్ అభ్యర్థులు ఓడిపోయినారు. మూడవస్థానంలో కాంగ్రెస్ అభ్యర్థికి డిపాజిట్ పోయింది.

సల్దురుయు. ఎస్. యల్. అభ్యర్థుల ఎన్నిక

ట్రివేండ్రం, జనవరి 11: యునైటెడ్ ఫ్రంట్ అభ్యర్థి సి. జి. పదాలవన్ గారు నేడు తిన్నేర్ ముల్కొంనుంచి తిరువాన్కూర్ కొచిన్ శాసనసభకు ఎన్నికఅయినారు.

ఫ్రంట్ అభ్యర్థి టి. వి. థామస్ గారు నేడు అలెప్పీనుంచి తిరువాన్కూర్-కొచిన్ శాసనసభకు ఎన్నిక అయినారు.

కారు కొట్టంనుంచి శ్రీధరన్, అంబాళపూరుల నుంచి కె. కుమారపిళ్లై గారు యునైటెడ్ ఫ్రంట్ తరఫున ఎన్నిక అయినారు.

నాగర్‌కోయిల్ నుంచి స్వతంత్ర అభ్యర్థి పి. శంకర్ గారు ఎన్నిక అయినారు.

పార్లమెంటుకు కేరళ కాంగ్రెసు ప్రతినిధి

ట్రివేండ్రం, జనవరి 10: కేరళ కాంగ్రెసు అభ్యర్థి సి. పి. మాత్యూ గారు నేడు కొత్తాయం నుంచి పార్లమెంటుకు ఎన్నిక అయినారు. ఆయనకు 1,70,654 వోట్లు, యునైటెడ్ ఫ్రంట్ అభ్యర్థికి 1,14,807 వోట్లు వచ్చినవి.

దీనితో పార్లమెంటులో కేరళ కాంగ్రెసు ప్రతినిధుల సంఖ్య అరింటికి పెరిగింది. ఇద్దరు యునైటెడ్ ఫ్రంటు ప్రతినిధులు, ఒక తిరువాన్కూర్ తమిళ ప్రతినిధికూడా ఎన్నుకోబడ్డారు. పార్లమెంటులో తిరువాన్కూరు స్థానాలు 12.

తురపూర్‌లో యునైటెడ్ లెఫ్టిస్ట్ ఫ్రంట్ అభ్యర్థి శ్రీమతి వి. కె. ఆర్. గౌరీగారు కాంగ్రెసు అభ్యర్థీ, ప్రస్తుత శాసనసభ్యుడూ అయిన పి. కె. రామగారిని ఓడించారు. సోషలిస్టు, స్వతంత్ర అభ్యర్థుల డిపాజిట్ పోయింది. శ్రీమతి గౌరి డిటెన్యూగా ఉంటూ జెయిలులోనుండి నామినేషన్ దాఖలు చేశారు.

ఒల్లూర్ నుంచి ఎన్నిక అయిన కె. సదానందన్, వైకోంనుంచి గెలుపొందిన సి. కె. విశ్వనాథన్, తకాళీనుంచి ఎన్నుకోబడ్డ సి. నారాయణ్ పుట్టీగారు యునైటెడ్ ఫ్రంట్ అభ్యర్థులు.

విజయవాడ పార్లమెంటు స్థానం

అప్పికట్ల జోసెఫ్ విరమణ

విజయవాడ, జనవరి 11: విజయవాడ నియోజకవర్గం పార్లమెంటు స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీకి నిలబడిన అప్పికట్ల జోసెఫ్ పోటీనుండి విరమించుకొన్నట్లు యివాళ ప్రకటించారు. జోసెఫ్ ప్రస్తుత పార్లమెంటులో సభ్యులు.

పోగా, యీ స్థానానికి యింకా 7 గురు పోటీకి నిలవాగు.

ఇండోచైనాపై కమ్యూనిస్టు చైనా దాడియుద్ధ

ఫ్రెంచిమంత్రి ప్రకటన

పారిస్, జనవరి 10: ఇండోచైనా మీద కమ్యూనిస్టుచైనా దండయాత్ర చేస్తుందన్నభయం ఎక్కువైపోయింది. ఆని ఫ్రెంచి వలసరాజ్యాలుమంత్రి జీన్ లెటర్న్యూ నేడిచ్చిన పల్లడి చేశారు. ఇండోచైనా - చైనా సరిహద్దుల్లో పరిస్థితులు ఒక్క సంవత్సరం క్రిందట ఎట్లా వున్నాయో ఇప్పుడు అట్లాగే వున్నాయి. అందువల్ల నే ఈ భయం ఎక్కువగా వుంది. అని ఆయన అన్నారు.

ఇండోచైనాకు అమెరికన్ ఆయుధాలు

సైగాన్ (ఇండో-చైనా) జనవరి 9: అమెరికాలో నిర్మించబడిన 64 భారీ టాంకులు నేడు ఒక అమెరికన్ నావలో యిచ్చటికి వచ్చినవి. వియట్‌నామ్‌లో పోరాడుతూ వున్న ఫ్రెంచి సైన్యాలకు అమెరికా ధారాళంగా పంపుతున్న ఆయుధ సామగ్రిలో యిది అంతర్భాగము.

కమ్యూనిస్టు చైనాకు వియత్నాం ప్రధాని అభ్యర్థన

సైగాన్, జనవరి 10: వీట్‌మిన్ సైన్యాలకు చేస్తున్న సహాయాన్ని ఆపవలసిందిగా చైనాను వీట్‌నాం ప్రధాని ట్రాన్‌వాన్ హులుమాల్ సీతుంగ్‌ను అర్థించాడన్న వార్తలను నేను ఆ ప్రధాని కార్యాలయంవారు ఖండించారు.

ఇండోచైనా సమస్యాపరిష్కారం ఎట్లాగో ఆయన ఈ మధ్య ఒక విదేశాంగ విలేఖరితో మాట్లాడుతూ వివరించి వున్నారు. ఆ వివరణ ఈవిధంగా వుంది: మొదటి కమ్యూనిస్టు చైనా వీట్‌మిన్ సైన్యాలకు ఆయుధాలను సరఫరా చేయడం మానుకోవాలి. ఆ తర్వాత రాజకీయ సమస్యా పరిష్కారం నిమిత్తం అంతర్జాతీయ సమావేశం ఒకటి జరగాలి. అట్టి పరిష్కారం కుదిరిన అనంతరం సమిష్టి రక్షణ పథకంలో చేరాలి.

ధర్మకర్తృత్వాధికారం క్రిందవున్న దేశాలు

"శీఘ్రంగా స్వాతంత్ర్యం పొందేటట్లు చేయాలి"

పారిస్, జనవరి 9: ధర్మకర్తృత్వాధికారం క్రింద వున్న ప్రాంతాలకు సత్వరమే స్వాతంత్ర్యం లభించేటట్లు చేయవలసినదని అయిదు దేశాలు ఈ రోజున ఐక్యరాజ్య సమితిని అభ్యర్థించినవి. ఇందుకుగాను ఆయా ప్రాంతాలు ఏ తేదులలోగా స్వపరిపాలనాధికారం స్వీకరించ గలిగిన స్థితిలో ఉండేది ముందుగా ప్రకటించమని వాటిపై ధర్మకర్తృత్వాధికారంచలాయిస్తున్న దేశాలకు సమితి సూచించాలని కూడా ఆ అయిదు రాజ్యాలు ఉద్బోధించినవి.

ఇండియా ప్రభృతి దేశాల అభ్యర్థులకు సమాధానంగా అట్టి తేదులు ముందుగా ప్రకటించడంవల్ల చేకూరే ప్రయోజనమేమీ లేదని బ్రిటన్, ధర్మకర్తృత్వాధికారం నిర్వహిస్తున్న తిరిగి దేశాలు నేటి ధర్మకర్తృత్వసంఘ సమావేశంలో చెప్పినవి.

ధర్మకర్తృత్వసంఘ ఆమోదం

పారిస్, జనవరి 9: ధర్మకర్తృత్వాధికారం క్రింద ఉన్న ప్రాంతాలు స్వపరిపాలనాధికారం స్వీకరించ గలిగిన స్థితిలో ఉండే తేదులను ఆయా ప్రాంతాలను పరిపాలిస్తున్న దేశాలు ముందుగా ప్రకటించాలని కోరుతూ అయిదు రాజ్యాలు ప్రతిపాదించిన తీర్మానాన్ని సమితి ధర్మకర్తృత్వ సంఘం ఈరోజున ఆమోదించినది. వాటికి స్వపరిపాలనాధికారం దత్తం చేయడానికిగాను జరిపే చర్యలపై సాధ్యాసమితికి నివేదికలు సమర్పించాలని కూడా ఆ తీర్మానంలో పాలక దేశాలను ఆదేశించడమైనది.

ఇండియా, ఫిలిప్పీన్సు, లెబనాన్, యెమెన్, హైదీలు సంయుక్తంగా ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టినవి. దానికి అనుకూలంగా 88 ఓట్లు, ప్రతికూలంగా 7 ఓట్లు వచ్చినవి. ఆరు దేశాలు తటస్థంగా ఉన్నవి. బ్రిటన్ ప్రభృతి పాలక దేశాలన్నీ దానిని ప్రతిఘటించినవి.

కావలెను

వైర్‌లెస్ ఆపరేటర్లు, టెలిగ్రాఫిస్టులు టెలిఫోన్ ఆపరేటర్లుగా పర్మిట్ పొందుటకు అభ్యర్థులు కావలెను. 4 అణాల స్టాంపు వంపిన ప్రాస్పెక్టస్ నియమములు వివరములకు: Royal Telegraph Training Institute, Madras.

కావలెను

"సినిమా నటీనటులుగా చేరగోరువారు ముందుగా వివరములకు:-

మేనేజర్: ది సూపీరియోమ్ స్టైల్స్, రాయపేట-మద్రాసు-14.

నోటీసు

మద్రాసు స్మాల్ కాజీకోర్టు

దావా నం. 6789 ఆఫ్ 1951.

వాదులు: శ్రీ కృష్ణ మోటల్ కంపెనీ.
ప్రతివాది: జి. పి. లక్ష్మణ్ సింగ్.

ప్రతివాదికి వాదులు 2-4-49 నుంచియు 14-5-1951 మధ్య అమ్మిన అల్యూమినియం సామానులు బాపతు బాకీ రు 312/-లు ఖర్చులతో రాబట్టుకొనుటకు తేబడిన దావా 18-1-1952 తేది ఉదయము 11 గంటలకు మూడవ జడ్జీ యెదుట విచారణకు వాయిదా వేయబడినది. ఆ రోజు ప్రతివాది హాజరుకానిచో, అతని పరోక్షమున దావా తీర్పునింపబడును.

(సం) కే. ఎన్. సుబ్రహ్మణ్యన్, వాదుల తరఫు అడ్వొకేటు, మద్రాసు.

ధాతువర్ధని

శక్తిసమృద్ధమునకు ప్రశస్తమైనది. కాళ్లనొప్పులు, బలహీనత, నుంగెడత, మేహములు, నిర్బంధ, అతిమూత్రం మొ॥ ఇందించి ఇంద్రియమును పుష్టిపరచి అధిక సంతోషగళ శక్తినిచ్చును. పీసా రు. 4-12, వీ. పి. రు. 0-14-0.

వైద్య దూబగుంట సుబ్రహ్మణ్యం ఇండియన్ మెడికల్ హౌస్

బకింగ్ హాంపేట - విజయవాడ. 2.
(అమ్మీలా కీను వద్ద)

For healthy Skin insist on MARGO SOAP THE GENUINE NEEM OIL SOAP A Calchemico PRODUCT

మద్రాసు ఆఫీసు:
5/149, బ్రాడ్వే, జి. టి. మద్రాసు

కర్పూరాసవంటు

కర్పూరాసవము సేవించుటవలన కలుగు లాభములు:- ఆకలి, జీర్ణశక్తి, రక్తవృద్ధి, నరములకు బలము, నిద్రాభంగము, మనస్సు ఉల్లాసము, ఇంద్రియములకు పుష్టి, ఆయుర్వృద్ధి, ఆరోగ్యము, ఉత్సాహము, ధైర్యము, సుఖనిద్ర, ఆనందము, ఆరోగ్యము

మద్రాసు సాక్షి సెయిలో అంక్ ఎగ్జిబిషన్‌లో 100% పెం. ప్రైజులో కొనుకొను.



12-1-52 నుండి
మద్రాసు క్రౌనులో
స్వాతి వారి
రూపవతి (తెలుగు)
సంసారం ఖ్యాతి పొందిన
బాలసరస్వతి, సూర్యప్రభ,
బి. ఎన్. స్వామి, శివరావు
తదితరులు నటించినది.

లివర్‌జన్
శీఘ్రమైన మలంద్రవముయందును, శీఘ్రకోళమునకు సంబంధించిన అబ్బురియందును, ఉదరములో గాలి చేరి పక్షవాతము అబ్బురియందును, అతీర్తి యందును కలి శ్రమగోవనస్పర్శమును—పిన్న, పెదలకు మంచిది.—(రక్త హీనత, శీఘ్ర పెంపొందుట మొదలు శీఘ్రకోళమునకు సంబంధించిన అబ్బురాలు తెలియకీయుము).

కుష్ఠు * బొల్లి
వగైరా చేమామచ్చలు, సెగ, సవాయి వ్రణములకు స్వరంతిచికిత్స. క్యాట జి. వి. రెడ్డి అండ్ కో, (రిజిస్టర్డు) భాస్కరాశ్రమము గోపాలపురం, తూ. గో. జిల్లా.

బహిష్టు ఏ కారణం వలన ఎంత కాలంగా నిలిచిపోయినా, దు బకి రేచనోని ఉపయోగిస్తే, 24 గంటలలో నిరపాయంగా సులభంగా బహిష్టు అవవచ్చును. అమోఘంగా పని చేస్తుంది కాబట్టి వ్రాసి ఇస్తాము. గవర్నమెంటు రిజిస్టర్డ్. గ్యారంటీడ్ రు 6-0-0
దయచేసి "మీ ఇష్టానుసారం సతాన నిగ్రహం అమోఘంగా పని చేస్తుంది నిపాయమైనది; శాశ్వత గుణమిచ్చేది రు 6-0-0 తాత్కాలిక గుణమిచ్చెది రు. 3-0-0.
వి. పి. ఖర్చు 14 అణాలు ప్రత్యేకం శక్తి "మదన విలాస్ రసాయన్" నిర్వీర్యత, నరాల దౌర్బల్యం, శక్తి హీనత, మందగొట్టుటనేమున్నగు వాటిని అత్యద్భుతంగా పారదోలుతుంది. 75 జబ్బుల ఉపయోగిస్తేచాలు. దాంపత్య సౌఖ్యాన్ని అనుభవించండి. వెల రు. 3-0-0.
జాబులు ఇంగ్లీషులో వ్రాయవలెను.
KAVIRAJ C. KABYATIRTHA
70 cornwalis street Calcutta-6.

సి. టి. సెట్టి,
కంపెనీ, మద్రాసు 1.

Printed & Published by
S. Sambha Urs at the Andhra Patrika Press No. 7 Thambu Chetty street Madras.

శ్రీకాకుళం, కృష్ణా, కర్నూలుజిల్లాల్లో నాల్గుపార్లమెంటు 18 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 16న పోలింగు

మద్రాసు, జనవరి 10: ఈనెల 16వ తేదీన ఆంధ్ర ప్రాంతంలో, శ్రీకాకుళం, విజయవాడ, గుడివాడ, నంద్యాల పార్లమెంటు నియోజకవర్గాలలోనూ, వాటికి చేరిఉన్న 18 నియోజక వర్గాలలోనూ, పోలింగు ప్రారంభమౌతుంది.

పార్లమెంటు నియోజకవర్గాలు నాలుగు ఏకసభ్య నియోజకవర్గాలే గనుక నలుగురు సభ్యులు మాత్రమే ఎన్నిక కావలసి ఉన్నది. నాల్గు నియోజక వర్గాల ఓటర్ల సంఖ్య 1467091

ఈ నాలుగు స్థానాలకు 21 మంది పోటీచేస్తున్నారు. ఈ 21 మంది కాంగ్రెసు 4, సోషలిస్టు 1, కె. యం. పి. 2, కృషికర్ 4, కమ్యూ 1, స్వతంత్ర 8, రా. రా. పరిషత్తు 1

18 శాసనసభ నియోజక వర్గాల నుంచి రిజర్వుడు సహా 20 మంది అభ్యర్థులు ఎన్నిక కావలసి ఉన్నది.

ఈ 20 స్థానాలకు 97 మంది పోటీ చేస్తున్నారు. వీరిలో కాంగ్రెసు 20, కమ్యూనిస్టు 10, కె. యం. పి. 5, కృషికర్ 12, సోషలిస్టు 9, స్వతంత్రులు 38, షెడ్యూల్డు తెగలతుల ఫెడరేషన్ 2, యూనిటీలీగు 1.

ఇందులో విజయవాడ శాసనసభ నియోజక వర్గంనుంచి అయ్యదేవర కాళేశ్వరరావు గారు విరమించుకున్నట్లు లోగడ ప్రకటించారు. పోగా వాస్తవంగా పోటీచేస్తున్నది 96 గురు

పోలింగు జరిగే నియోజక వర్గాలు పోటీచేసే అభ్యర్థులు వివరాలను యీ దిగువ పొందు పరుస్తున్నాం.

పార్లమెంటు

శ్రీకాకుళం

శ్రీకాకుళం: 1 జనరల్ స్థానం ఓటర్లసంఖ్య 367310 పోటీచేస్తున్న అభ్యర్థులు పి. లక్ష్మీనరసింహరాజు (కాం) వెంకట సూర్యా లక్ష్మీ సాంబశివరావు సీతారామరాజు (సో) కె. సుబ్బారావు (కృషికర్) బి. కాజగోపాలరావు (స్వ) కె. నారాయణప్పలనాయుడు (స్వ)

అసెంబ్లీ స్థానాలు

సోంజారం

1 జనరల్ స్థానం ఓటర్ల సంఖ్య 82667.

పోటీచేస్తున్న అభ్యర్థులు పైడి నరసింహప్పారావు (కాం) పీ సీతాపతి పుండరీకాక్షా చారుయలు (కృషికర్) చెలికాని శ్రీరంగనాయకులు (స్వ. ఎక్కు పెట్టిన విల్లు).

పాలకొండ

జనరల్ స్థానం ఓటర్ల సంఖ్య 66547.

పోటీచేస్తున్న అభ్యర్థులు: పాల వలస సంగరనాయుడు (కాం) నిమ్మాల రాజరత్నం నాయుడు (కృషికర్) వానిశ్రీపల్లి సత్యనారాయణనాయుడు (సో) కోడి నారాయణస్వామి (స్వ. కూజా)

శ్రీకాకుళం

1 జనరల్, 1 రిజర్వుడు స్థానములు ఓటర్ల సంఖ్య 140359.

పోటీచేస్తున్న అభ్యర్థులు. జనరల్ తిమ్మనేని పాపారావు (కాం) లోలుగు శ్రీరాములు నాయుడు (సో) కిల్లిఅప్పలనాయుడు (కృషికర్) యస్. పి. ఎస్. అప్పలాచార్యులు (స్వ. పడవ) నడింపల్లి లింగరాజు (స్వ. పుష్పం) గుండు సూరయ్య నాయుడు (స్వ. ఎక్కు పెట్టిన విల్లు).

రిజర్వుడుకోటపలివరసయ్య (కాం) కొవలి నారాయణ (కృషికర్) ముద్దాడ సురయ్య (స్వ. రెండాకుల రెమ్మ) రుప్పా అప్పలస్వామి (స్వ. ఒంటె).

నరసన్నపేట

1 జనరల్ ఓటర్ల సంఖ్య 77737.

పోటీచేస్తున్న అభ్యర్థులు హనుమంతు సత్యనారాయణధోరి (కాం) కరిమి లక్ష్మీనారాయణనాయుడు (కృషికర్) కొసిన బసవరాజు (కె. యం. పి.) ముద్దాడ లచ్చన్నాయుడు (స్వ. పుష్పం). తిరా బాపయ్య (స్వ పడవ).

పార్లమెంటు

విజయవాడ

1 జనరల్ స్థానం: ఓటర్ల సంఖ్య 367722

పోటీ చేస్తున్న అభ్యర్థులు శ్రీమతి రాజ్యాంసిన్హా (కాం) యస్. తులసీరావు (కె. యం పి) గోగి వేని భారతదేవి (కృషికర్) లక్ష్మణశాస్త్రి (రా. రా ప) జి. రామచంద్రరావు (గోం) (స్వ) ఎ. జోజప్ (స్వ) హరీంద్రనాథ ఛటోపాధ్యాయ (స్వ)

అసెంబ్లీ

జగ్గయ్యపేట

1 జనరల్ ఓటర్ల సంఖ్య 70714

పోటీ చేస్తున్న అభ్యర్థులు: బండి తిరుపతయ్య (కాం) అడుసుమల్లి సూర్యనారాయణరావు (కృషికర్) పిలలుమర్రి పంకటేశ్వరు (కమ్యూ) పలిచెల నంద్రరావు (స్వ. పడవ) చింతలపాటి వంకట శివరామకృష్ణ (స్వ. పుష్పం)

విజయవాడ

1 జనరల్ ఓటర్ల సంఖ్య 72087.

పోటీ చేస్తున్నవారు; మరుమళ్ళ చిట్టి (కాం) తెన్నేటి వంకట రేమా నలపతిరావు (కె. యం. పి.) శంకర శ్రీ కృష్ణమూర్తి (సో) తిమ్మన పోటీ

రాజు (కమ్యూ) నల్లాది వీరరాఘవశాస్త్రి (స్వ. ఎక్కు పెట్టిన విల్లు) అయ్యదేవర కాళేశ్వరరావు గారు (స్వతంత్ర) ఉపసంహరించుకొన్నారు

కంచికచర్ల

జనరల్: ఓటర్ల సంఖ్య 60692 కాకాని వెంకటరత్నం (కాం) పెద్దర్ల వెంకటసుబ్బయ్య (కృషికర్) వానిరెడ్డి రామారావు, (కమ్యూ) వేజెండ్ల వంకట సుబ్బయ్య (సో).

తిరువూరు

జనరల్. ఓటర్ల సంఖ్య 78794 పోటీచేస్తున్న అభ్యర్థులు పేటబాపయ్య (కాం) పేట రామారావు (కమ్యూ) శ్రీ ఆర్ యస్. వి. ఆర్ నరసింహారావు (స్వ. పుష్పం.)

మంగళగిరి

1 జనరల్ స్థానం: ఓటర్ల సంఖ్య 85435.

పోటీ చేస్తున్న అభ్యర్థులు: తుళ్ళూరు బాలేశ్వరరావు (కాం) ఇరుగులపాటి గోవిందరావు (కృషికర్) దర్శి లక్ష్మయ్య (కమ్యూ) పుల్లా ప్రకాశరావు (స్వ. పుష్పం) రామూల జయరావు (స్వ. ఒంటె) పి. వి. రత్నం (కె. యం. పి.)

పార్లమెంటు

గుడివాడ

1 జనరల్: ఓటర్ల సంఖ్య 351988.

పోటీచేస్తున్నవారు డి. బలరామకృష్ణయ్య (కాం) కె. గోపాలరావు (కమ్యూ) బొప్పన హనుమంతరావు (కృషికర్.)

అసెంబ్లీ

కంకిపాడు

1 జనరల్: ఓటర్ల సంఖ్య 63470.

పోటీచేస్తున్న అభ్యర్థులు ఈడ్పుగంటి రత్నమాంబ (కాం) ఈడ్పుగంటి బాలవీరరాఘవయ్య (కృషికర్) మైనేని లక్ష్మణస్వామి (కమ్యూ) గోవాడ సూర్యప్రకాశరావు (షె. తి. ఫె. గుర్తు ఏనుగు)

సూజవీడు

1 జనరల్ వోటర్ లసంఖ్య-69991

పోటీచేస్తున్న అభ్యర్థులు- మేకా రంగయ్యప్పారావు (కాం) పీ. రాఘవయ్య (స్వ. ఎక్కు పెట్టిన విల్లు.)

గుడివాడ

1 జనరల్, 1 రిజర్వుడు వోటర్ల సంఖ్య 1,57,417. పోటీచేస్తున్నవారు జనరల్ – వల్లభినేని సీతామహాలక్ష్మమ్మ (కాం). కాట్రగడ్డ గోపాలరావు (కమ్యూ) దాసుబూరి వెంకటేశ్వరరావు (కె. ఎం. పి.) అడుసుమిల్లి గోపాలకృష్ణయ్య (స్వ. పుష్పం.) మానికొండ సత్యనారాయణ శాస్త్రి (స్వ. ఎక్కు పెట్టిన విల్లు) నుట్టా జేనియల్ (స్వ పడవ) పిన్నమనేని లింగయ్య (స్వ కూజా)

రిజర్వుడు: మంగళగిరి రామదాసు (కాం) గంజిరామారావు (కమ్యూ) కాకొల్లు రాఘవు (స్వ రెండాకుల రెమ్మ) మత్తె పురుషోత్తం (కె. యం. పి.) రావూరి ఏ కాంబరం [షె. తి. ఫె.] దోగె తాతియ్య [స్వ ఒంటె]

కైకలూరు

1 జనరల్ ఓటర్ల సంఖ్య 61110

అభ్యర్థులు: అడుసుమల్లి వెంకట సుబ్బయ్యం [కాం] అట్లూరి పూర్ణచలపతిరావు [కమ్యూ] గరికముక్క ఆశీర్వాదం [స్వ పుష్పం] నడిపాటి సీతారామయ్య [సో] కమ్మిశెట్టి అప్పారావు [స్వ పడవ] మోటేపల్లి వెంకటరంగయ్య [స్వ ఒంటె] పర్వతనేని బసవశేంకరరావు [స్వ కూజా] తెంటు సత్యనారాయణ [స్వ ఎక్కు పెట్టిన విల్లు.]

పార్లమెంటు

నంద్యాల

1 జనరల్: ఓటర్ల సంఖ్య 380071.

పోటీచేస్తున్న అభ్యర్థులు: సురా రామిరెడ్డి (కాం) యస్. నాగప్ప (కె. యం. పి.) చేగిరెడ్డి (కృషికర్) శేషగిరిరావు (స్వ) యం. కె. వి. రెడ్డి (స్వ)

అసెంబ్లీ

మార్కాపురం

1 జనరల్: ఓటర్ల సంఖ్య 70,623.

పోటీచేస్తున్న అభ్యర్థులు యం. మహబూబ్ బేగ్ [కాం] యస్. వెంకటయ్య [కృషికర్] పి. హెచ్. రాఘవయ్య [సో] యం. కాసింబేగ్ [స్వ ఎక్కు పెట్టిన విలు] పి. విశ్వనాథరావు [స్వ పుష్పం] యక్కలిరాసయ్య [స్వ ఒంటె]

కంభం

1 జనరల్: ఓటర్ల సంఖ్య 85794.

పోటీ చేస్తున్న అభ్యర్థులు: పిడితల రంగారెడ్డి [కాం] కంగుల పీబులరెడ్డి [కృషికర్] సుగ్గం పురుషోత్తం [సో] అనపాల రామస్వామి [స్వ. ఎక్కు పెట్టిన విల్లు].

నంద్యాల

1 జనరల్: ఓటర్ల సంఖ్య 75675.

పోటీ చేస్తున్నవారు జి. రామిరెడ్డి [కాం] కడప కొన్నన [సు. వీరు సుస్థిరమైన] అబ్దుల్ వహాబ్ సయ్యద్ [స్వ. ఒంటె] బండారు నాగన్న [స్వ. పుష్పం] సుబ్బ సుబ్బారెడ్డి [స్వ. ఎక్కు పెట్టిన విల్లు] యస్. సుబ్బరాయ్ [స్వ. రెండాకుల రెమ్మ.]

కోయిలకుంట్ల

1 జనరల్: ఓటర్ల సంఖ్య 76996.

పోటీ చేస్తున్న అభ్యర్థులు: బి. వి. సుబ్బారెడ్డి [కాం] యం. వి. సుబ్బారెడ్డి [సో].

నందికొట్కూరు

1 జనరల్: వోటర్ల సంఖ్య 70983.

యం. సుబ్బారెడ్డి [కాం] వంకట రంగారెడ్డి [కృషికర్] నంద్యాలపుల్లారెడ్డి [కమ్యూ] స్వామి నారాయణాచారి [స్వ. పుష్పం] వంకట [illegible] [స్వ. ఎక్కు పెట్టిన విల్లు].

విజయనగరంలో పోలింగ్ సన్నాహాలు

వివిధపక్షాల ప్రచార తీవ్రత

విజయనగరం, జనవరి 7: ఇక్కడ పోలింగు యీ 12వ జరుగుతుంది. వివిధపక్షాలవారూ తమతమ ప్రచారోపన్యాసాలను ఇంచు మించు ముగించుకున్నారనే చెప్పవచ్చు. ప్రస్తుతం పలిలు సమావేశాలూ లేకపోయినా వాతావరణంమాత్రం చాలా ఉద్రేకపూరితంగానే వుంది. అభ్యర్థులంతా గ్రామాలలోనూ యితర స్థానాలలోనూ తమ ప్రతినిధులను నియమించుకోవడం, పోలింగువాడు చేసుకోవలసిన ముఖ్యమైన ఏర్పాట్లు చూచుకోవటంలో నిమగ్నులై వున్నారు. పట్టణంలోమాత్రం ఊరేగింపులు జరుగుతున్నాయి. కార్లలో మైకులు పెట్టుకొని ప్రతిపార్టీవారు తమకే ఎందుకు వోటు వేయాలో పౌరులకు ప్రబోధిస్తూ, తమ ప్రత్యర్థులను తీవ్రంగా దుయ్యబడుతూ ప్రచారాలు చేస్తున్నారు. స్థానికంగా కాంగ్రెసు, సోషలిస్టుపార్టీల ప్రచారం, స్వతంత్రంగా పార్లమెంటుకి పోటీచేస్తున్న డా॥ బి. వి. పంటిరావు, హరిజన అభ్యర్థి గుడివాడ అప్పలస్వామిగార్ల ప్రచారం తీవ్రంగావుంది. ఇక్కడ హరిజన స్థానానికి సోషలిస్టు అభ్యర్థికీ, స్వతంత్ర అభ్యర్థి గుడివాడ అప్పలస్వామిగార్కి నేడు పోటీ తీవ్రంగా ఉన్నది. ఇదే స్థానానికి ప్రజాపార్టీ, కాంగ్రెసుపార్టీ పోటీ చేస్తున్నవారి ప్రచారం అంతగా లేదు. కాంగ్రెసు ప్రముఖుడు ఆంధ్ర సోషలిస్టు నాయకుడు సుద్దూరి అన్నపూర్ణయ్యగారికి డిపాజిట్టు కూడా దక్కకపోవడం స్థానికంగా ఆపార్టీలలో అలజడికి కారణం అయింది. ఆంధ్రా సోషలిస్టు నాయకుడికి డిపాజిట్టు దక్కక పోయినా ఇక్కడ శ్రీవిజయనగరం మహారాజావారి పలుకుబడిపై కొంతమంది సోషలిస్టు అభ్యర్థులు గెలవడానికి ఎక్కువ అవకాశాలు వున్నాయని కొందరి ఊహ. మొత్తానికి స్థానికంగా పరిస్థితి పరికించగా పార్లమెంటు స్థానానికి కాంగ్రెసు అభ్యర్థి పసుమర్తి వీరభద్రస్వామిగారు ఎన్నిక కావటానికే ఎక్కువ అవకాశాలు కనబడుతున్నాయి. అలమండ స్థానానికి కాంగ్రెసు అభ్యర్థి గొర్రెపోటు బుచ్చిఅప్పారావుగారు ఎన్నిక అయే అవకాశాలు వున్నాయి. శృంగవరపుకోటస్థానం ఫలితాలు ఎలా వుండేదీ అంచనా దొరకడం లేదు.

గ్రామాలలోని ఓటర్లంతా సంక్రాంతి పండగ సందట్లో వుంటారు కాబట్టి జనవరి 12వ ఏ పార్టీవారు ఓటర్లని ఎక్కువముందిని పోలింగు స్టేషనులకు రప్పించగలరో వారికి గెలుపు అవకాశాలువుంటాయని కూడా చాలామంది ఊక్కడా భావిస్తున్నారు.

తిరుపతిలో ఎన్నికలసన్నాహాలు

తిరుపతి, జనవరి 7: ఇక్కడ పోలింగ్ 21 న జరుగుతుంది. ఇప్పటికిప్పుడే 500 మంది పోలీసులు బందోబస్తుకోసం వచ్చారు. ఇంకొక 500 మంది త్వరలోనే రాబోతున్నారు. ఆరోజు దగ్గిరపడుతున్నకొద్దీ కాంగ్రెసు, కమ్యూనిస్టుపార్టీలు స్వతంత్ర అభ్యర్థుల అదుపులు హెచ్చుతున్నాయి. వీరు యింటింటికీ తిరగటమేకాక వీధులలో బిగ్గరగా నినాదాలు చేస్తున్నారు. హిందూమహాసభ, కె. ఎం. పి; సోషలిస్టు అభ్యర్థులు ప్రచారం చప్పుడులేకుండా చేస్తున్నారు. ఒక్క కమ్యూనిస్టులుతప్ప మరెవ్వరూ బహిరంగసభలు జరుపలేదు. (స్వ. వి.)

రేణిగుంటలో కలరా

తిరుపతి, జనవరి 9: ఈ 1 నుంచీ రేణిగుంటలో కలరావ్యాధి వ్యాపించి మొత్తం 9 మందికి సోకింది. వారిలో ముగ్గురు మరణించారు. కలరా వ్యాధి నిరోధానికి ప్రజారోగ్య శాఖా సిబ్బంది తగిన చర్యలు తీసుకుంటున్నారు. (స్వ. వి.)

86 తులాల గంజాయి స్వాధీనం

బద్వేలు, జనవరి 9: ప్రొహిబిషన్ సబ్ యిన్‌స్పెక్టరు ఎన్. కృష్ణమూర్తి గారు తమ సిబ్బందితో యీ గ్రామ ఒకయింటిపై దాడిజరిపి చిన్న పెట్టెలో దాచబడిన 86 తులాల గంజాయిని పట్టుకొన్నారు. మేజిస్ట్రేటు కోర్టులో కేసు దాఖలుచేశారు. (స్వ. వి.)

మద్రాసులో రేసు ఉపసంహరణ

హైదరాబాదు, జనవరి 9: ఆ మధ్య కొండికేక శకుణ కేంద్రంలో 17 వేల రూపాయల ద్రవ్యం దుర్వినియోగం చేసిన నేరానికై మరి మునిరత్తో పాటుగా అరెస్టయియుండిన లెఫ్టినెంట్ కర్నల్ డి యన్. మల్రోపై కేసును హైదరాబాదు ప్రభుత్వం వారు ఉపసంహరించుకొన్నారు.

"కాంగ్రెసుకు వోటుచేసి అరాచక నిర్మూలనకు తోడ్పడండి"

కృష్ణాజిల్లా వోటర్లకు పశ్చిమ కృష్ణా కాంగ్రెసునాయకుల విజ్ఞప్తి

విజయవాడ, జనవరి 10: "ఎన్నికలలో నిలబడ్డవారు గెల్చుకుంటారు, ఓటమికైనా సిద్ధమయ్యే నిలుస్తారు. కొన్ని సిద్ధాంతాలకు కట్టుపడి అభ్యర్థి పని చేయటం రాజకీయ నాగరికులలక్షణం. అంతేగాని ప్రకాశం, రంగాగార్ల పార్టీల అభ్యర్థులలాగా తక్షణంలో పోరు తిప్పి, తాము ఇంతకు ముందు దాకా తీవ్రంగా విమర్శిస్తున్నవారితో చేతులు కలపటం రాజకీయపు వ్యక్తిత్వం లేనివారు చేసే అనౌచిత్యం" అని విజయవాడ ప్రజాపతి స్థానానికి నిలచిన శ్రీమతి శ్రీ రాజ్యంసిన్హా, కంచికర్ల అభ్యర్థి శ్రీ కాకాని వెంకటరత్నం, విజయవాడ అభ్యర్థి శ్రీ మరుపిళ్లి చిట్టి, తిరువూరు అభ్యర్థి శ్రీ పేట బాపయ్య, జగ్గయ్యపేటఅభ్యర్థి శ్రీ బండి తిరుపతయ్య ప్రకటిస్తున్నారు.

అమలాపురం, ఉదయగిరి నియోజకవర్గాల్లో లభించిన విజయం తమదేనని ప్రజాపార్టీవారు సంతోషిస్తుంటే, సంతోషం మీదే అయినా విజయంమాదే, అని కమ్యూనిస్టులు అంటున్నారు; ఇదే విధంగా బరసావాపీలేని ఎన్నికల పొత్తులను ప్రజాపార్టీవారు కుదర్చుకోటంచూస్తే వారికి స్వంత కాళ్లమీద నిలబడే శక్తిలేదని తేలిపోతున్నదని పశ్చిమ కృష్ణా నాయకులంటున్నారు. వీరి ప్రకటనలో ఇంకా ఇలా ఉన్నది: "దేశాభివృద్ధికి బాధ్యత వహించిన కాంగ్రెసువారు ప్రజలకు లేనిపోని ఆశలు కల్పించలేక, తాము చేయగలిగిన పనులను, చేసిన తప్పులను చెప్పుకుంటున్నారు. మిగిలిన పార్టీలవారు ఆశలు పెట్టి, దూషణలు సాగించి ప్రజలను రెచ్చగొట్టున్నారు. ఆ రెచ్చగొట్టటం చాలక అంతిమరకూ తాము చెప్పున్న సిద్ధాంతాలకు తిలోదకాలు వదలి, కాంగ్రెసుపైన కసికొద్దీ విపరీతమైన ఎన్నికల పొత్తులు చేసుకుంటున్నారు. వీరి ప్రసంగాలవల్ల రెచ్చిపోతున్న కొందరు అమాయిక ప్రజలు, ఈ వైపరీత్యం అవగాహనకాక, ఆశలకు లొంగిపోయి దూషణలకు భ్రమసి ప్రవర్తిస్తున్న సంగతి అందరికీ విదితమే. దీనివల్ల కాంగ్రెసుకు కొన్ని స్థానాలు పోయినా, ఆ చోట్ల గెల్చిన అభ్యర్థులకు ఎట్టి రాజకీయ సంతృప్తి ముందుముందు కలుగుతుందో గమనించటం అవసరం. తమ మద్దతు వల్లనే ప్రజాపార్టీ అభ్యర్థులు లోకిపార్టీ అభ్యర్థులు గెలుస్తున్నట్లు కమ్యూనిస్టులు చెప్పున్నారు. ప్రకాశం, రంగాగార్లకు రాజకీయశాస్త్రం తెలుసు- ఇటి స్థితిని వారు ఏ విధంగా సమర్థించుకుంటారో, భవిష్యత్తులో వారికి కమ్యూనిస్టులకు మధ్య మిగిలే సయోధ్యతి వల్లనే తేలుతుంది. ప్రకాశంగారికి, రంగాగారికి ఒకరిమీద ఒకరికి కసి తీర్చుకునే అవకాశం ఇది-పైగా పరిద్దరికి కాంగ్రెసుమీద కూడా కసి తీర్చుకునే అవకాశం. ప్రకాశంగారికి కమ్యూనిస్టులు కొత్తవారు కాదు- ప్రధానమంత్రిగా వారికి కమ్యూనిస్టుల సంగతి అనుభవైక వేద్యమే. అట్టి కమ్యూనిస్టుల్తో తమపార్టీ అభ్యర్థులు లాభపాటి అనుకున్న చోట పొత్తుచేసుకొనటం ఆంధ్రకేసరికి తెలియదనలేము. అట్లాగే రంగాగారుకూడా కమ్యూనిస్టుల్ని కేంద్రప్రభుత్వంవారు సైన్యాన్ని పంపి వేటాడించాలి అని పదే పదే సూచించిన రాజకీయ దురంధరుడు. వీరికికూడా కమ్యూనిస్టులతో ఎన్నికల సుఖంకోసం పొత్తు కావలిసి వచ్చింది. తుణంలో ఇట్లానిద్ధాంతాలు మార్చుకుని, అక్రమప్రవర్తనకు ఒడిగట్టిన వీరు, కాంగ్రెసువారిని విమర్శించటం ఎంతో సమంజసమా ప్రజలే ఆలోచించుకోవాలి. ఎన్నికల ఫలితంగా, సుస్థిరమైన ప్రభుత్వం ఏర్పడాలి-కాంగ్రెసు వారిపైన ఇష్టం లేకుంటే, కాంగ్రెసువారికం జేతికుకు ఎక్కువ రాజకీయనీతి ఉన్నదనుకుంటే, వీరు తమశక్తితో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పరచుకో వాలిగాని, రాజకీయరంగాన్ని ఇట్లా కుక్కలుచించిన విస్తరిగా చేయబూనటం తగని పని. వీరి తీరుచూస్తే కాంగ్రెసుపైన కసి తీర్చుకుంటున్నట్లులేదు- దేశంపైనే కసి తీర్చుకున్నట్లుగా వీరి ప్రవర్తన విదితపరుస్తోంది. వీరి పార్టీలు పుట్టి ఇంకా కొన్ని సెలలైనా కాలేదు. అప్పుడే ఇంతి రాజకీయపు అనౌచిత్యాలకు పాల్పడ్డారు. తాము పూర్వం కాంగ్రెసుద్వారా సంపాదించుకున్న ప్రతిష్ఠను, అమాయిక ప్రజలను మోసగించటానికి వినియోగించుకుంటున్నారు.

కమ్యూనిస్టులు మమ్మల్ని ధనికవాదులమని నిందిస్తున్నా, మమ్మల్ని ప్రతిఘటిస్తున్నది ధనికవాదులేనని, ప్రశాంతంగా ఆలోచించగలవారికి అర్థమవుతుంది. ఉదాహరణకు పశ్చిమ కృష్ణాలోని లోకపార్టీ అభ్యర్థులకు స్థానిక పారిశ్రామికులవద్దనుంచి ఏహ్యం వస్తున్నదనట ప్రజలందరికీ తెలుసు. ఇట్లేవారితో కమ్యూనిస్టులకు పొత్తెట. కమ్యూనిస్టులకు ఇష్టంలేని వారినందరిని బూర్జువాలనటం ఫ్యాషనే. ఈమధ్య కమ్యూనిస్టులు చేసిన హింసా ఉద్యమ ఫలితంగా, పోలీసుల చేతుల్లో చనిపోయినవారంతా అమరవీరులట! కమ్యూనిస్టులు తాము పంపిన అమాయిక ప్రజలు సంగతినిమాత్రం పదిలంగా దాచేసుకుంటున్నారు. నేడు స్వేచ్ఛగా వారు తమ ప్రచారం చేసుకుంటున్నారే, ఇదివరకు గూడా చేసుకోగలిగేవారు కొనిమాత్యిలకు దాపిడీలకు దిగి, తమను పోలీసులు నిర్బంధించారని అమాయిక ప్రజల్తో జెళ్ళబోసుకుంటం వీరికి పరిపాటి అయింది. వీరి నితృదేశభక్తిని రష్యాలో, కమ్యూనిజం వచ్చిన ఎన్నో ఏళ్ళకుగాని ఎన్నికలే జరపలేదు- ఆ ఎన్నికలయినా, ఇక్కడిలాగా స్వేచ్ఛగా పదిపార్టీలు పాల్గొన్నవి కావు. వీరు మనలో ప్రజాహిత ప్రభుత్వ స్థాపనను గురించి డంబాలు కొడ్తారు. కాకపోతే, వీరు ఆస్తులు అమాంతం పంచి ఇస్తారనే ఆశతో కొందరు ఓట్లిస్తున్నారు. ఇట్టి వారితో ప్రకాశం రంగాగార్లకు పోత్తు, మైత్రి, ఏకత్వం! కమ్యూనిస్టులు తమ ఆశయసాధనకు ఎట్టి దారుణ కృత్యాలైనా చేయవచ్చునని వారి సిద్ధాంతం- నేటికి ప్రకాశం రంగాగార్ల సిద్ధాంతంకూడా అదే అరాచక భావన అయింది. ప్రజలు ఈ పరివర్తనను గ్రహించి, వాక్స్వాతంత్ర్యం, ప్రజాస్వామిక సౌకర్యం ఇచ్చి దేశాభివృద్ధికి కంకణం కట్టుకొనిన కాంగ్రెసుకే వోటునిచ్చి, అరాచక నిర్మూలనానికి తోడ్పడుతారని ఆశిస్తున్నాము".

ఆరుమాసాల్లోనే తిరిగి తిరువాన్కూర్‌లో ఎన్నికలు

సోషలిస్టునాయకుని అభిప్రాయం

ట్రివేండ్రం, జనవరి 9: తిరువాన్కూర్ కొచిన్ శాసనసభకు ఉన్న మొత్తం 108 స్థానాల్లో ఇప్పటికి 96 ఫలితాలు తెలిసినవి. మిగిలిన 12 స్థానాల ఫలితాలనుపట్టి రాబోయే ప్రభుత్వం స్థిరంగా ఉండకలిగేదీ లేనిదీ తేలిపోతుంది. ప్రస్తుతం కాంగ్రెసుకు 44, యునైటెడ్ ఫ్రంట్‌కు 26, సోషలిస్టు పార్టీకి 12, ఇతర పార్టీలకు 6 స్థానాలూ, స్వతంత్ర అభ్యర్థులు 8 మంది ఉన్నారు.

ఇతర పార్టీలలో 5 స్థానాలు గల తిరువాన్కూర్ తమిళ కాంగ్రెసుకు కేరళ కాంగ్రెసుతో తిరువాన్కూర్‌లోని తమిళ తాలూకాల విషయంలో తప్పితే, ఇతర అభిప్రాయభేదా లేమీ లేవు. కనుక వారుకూడా శాసనసభలో కేరళ కాంగ్రెసునే సమర్థించవచ్చునని తెలుస్తున్నది.

యునైటెడ్ ఫ్రంటుకు వారిమద్దతుతో గెల్చిన ఇద్దరు ముగ్గురు స్వతంత్రులు కూడా తోడ్పడవచ్చును. అయితే ఫ్రంటు తరఫున గెల్చిన వారిలో ఇద్దరు డిపెన్షన్‌లోనూ, మరి ఇద్దరు ప్రచ్ఛన్నంగానూ ఉన్నారు.

ప్రస్తుత కాంగ్రెసు ప్రభుత్వము ముఖ్యమంత్రి కేశవన్ గారు పి. టి. బి. విలేఖరితో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెసు ఒక్కటే ప్రభుత్వం ఏర్పాటుచేయగలదని అన్నారు. స్వతంత్రులలో కొందరు కాంగ్రెసుతో చేయికలపటానికిసన్నాహాలు జరుపుకున్నారని కాంగ్రెసు వర్గాలద్వారా తెలుస్తున్నది.

అయితే ఇప్పటికి 12 స్థానాలను సంపాదించిన సోషలిస్టుపార్టీకి నాయకుడూ, మాజీ ముఖ్యమంత్రి అయిన పట్టంతాణుపిళ్లిగారుమటుకు, ఆరు నెలల్లో తిరిగీ ఎన్నికలు తప్పవని అన్నారు. తమ పార్టీ కాంగ్రెసును కానీ, యునైటెడ్ ఫ్రంటును కానీ సమర్థించదని చెపుతూనే, 'మా పార్టీ కూలిపోయినప్పటికీ, దేశాన్ని కమ్యూనిస్టుల చేతిలోమాత్రం పడనివ్వం' అని ఆయన స్పష్టపరిచారు. అందువల్ల కాంగ్రెసేతర ప్రభుత్వం ఏర్పడే అవకాశమే లేదని చెప్పవచ్చును.

సోషలిస్టు ప్రకటన

ప్రజలకు నచ్చచెప్పలేకపోయినట్లు ఒప్పుకోలు

బొంబాయి, జనవరి 10: బొంబాయి నగరంలో ఓటరు అత్యధిక సంఖ్యాకులుగా కాంగ్రెసుపట్ల చూపిన అభిమానాన్ని తాము గుర్తించినట్లు అంగీకరిస్తూ బొంబై సోషలిస్టు పార్టీ కార్యవర్గం నిన్న రాత్రి తీర్మానించింది.

ఆ తీర్మానంలో ఇంకా యీ కింది అంశాలు వున్నవి:

"బొంబాయి నగరంలో కాంగ్రెసు పార్టీ విజయంవల్ల వోటర్లకు పరిస్థితులను బోధించటానికీ దానికి తగినట్లుగా వారిని సన్నాహపరిచటానికీ సోషలిస్టుపార్టీ తీసుకున్న చర్యలు చాలలేదని స్పష్టపడుతున్నది

సోషలిస్టుపార్టీ, షెడ్యూల్